వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 95 విశాఖపట్నం, 20 జనవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరాన్ని సుందర విశాఖగా తీర్చి దిద్దాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం కైలాసగిరి కొండపై జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తితిదే చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖకు మణిహారమైనటువంటి కైలాసగిరిని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఆర్.కె.బీచ్ నుండి ఋషికొండ వరకు సుమారు 12 కి.మీటర్ల బీచ్ తీర ప్రాంతాన్ని పర్యాటకులు ఆకర్షించే విదంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించడంలో భాగంగా సుమారు 38 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసామన్నారు. సముద్రపు ఒడ్డున ఆర్.కె.బీచ్ నుండి ఋషికొండవరకు విద్యుద్దీకరణ ఏర్పాటు జరుగుతోందన్నారు. మార్చి 3,4 తేదీలలో పారిశ్రామిక వేత్తలతో జరగబోయే గ్లోబల్ సమ్మిట్ మరియు మార్చి 28,29 తేదీలలో నిర్వహించబోయే జి.20 సదస్సుకు వివిద దేశాల నుండి హాజరవుతున్న ఆహుతులను అలరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విదంగా జనవరి 26 నుండి ప్లాస్టిక్ నిషేదించడంలో భాగంగా నగరంలో ప్లాస్టిక్ తో కవర్లు, బేనర్లు, తదితర వస్తువులు తయారు చేయడం, వినియోగించడం నిషేదించబడి నందున ప్రజలు వినియోగిం చకూడదన్నారు. సందర్భంగా అధికారులతో కలిసి కైలాసగిరి కొండపై పర్యటించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రాజాబాబు, ఎఎంఆర్‌డిఎ చైర్ పర్సన్ శ్రీమతి అక్కరమాని విజయ నిర్మల, శాసనమండలి సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు: కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ . మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, పోలీస్, జాతీయ రహదారి, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన ప్రమాదాల శాతం తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు . జాతీయ రహదారులు, జిల్లా రహదారులు ప్రక్కన ఉన్న రోడ్లను రెవెన్యూ రికార్డుల సహాయంతో గుర్తించి అక్రమణలను వెంటనే తొలగించాలని , జాయింట్ ఇన్స్పెక్షన్ లో గుర్తించిన లోపాలకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో గుర్తించిన 28 కోట్ల రూపాయల పనులకు గాను మ్యుటీలెవెల్ పార్కింగ్ కొరకు రూ. 11.4 కోట్లు , రోడ్డ గుంతలు మరమ్మత్తులకు రూ. 8 కోట్లు, కూడళ్ల అభివృద్ధికి గాను రూ.5.7 కోట్లు, స్పీడ్ బ్రేకర్స్, రోడ్ మార్కింగ్ కొరకు రూ. 1.17 కోట్లు , అండర్ పాస్ మెరుగుదల కొరకు రూ. 42.5 లక్షలు , మీడియన్ (గ్రిల్ కోసం రూ. 1.38 కోట్లు , లైటింగ్ కొరకు రూ. 54 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో వివిధ రకాల పనులు కోసం రూ. 21 కోట్లు ఖర్చు జరిగిందని, రూ. 7 కోట్లతో పనులు జరుగుతున్నాయని, 4 కోట్లు రూపాయలు పనులు టెండర్ దశలో ఉన్నట్లు వివరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్ పై వాహనాల రాకపోకలు అధిక వేగంతో ఉన్నాయని, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎన్ ఎ డి ఫ్లైఓవర్ పై వంతెన మీదుగా ద్విచక్ర వాహనాల నిషేధం దిశగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. క్రింద రోటరీ లో మాత్రమే ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేయాలని అన్నారు.

జిల్లాలో రద్దీ ప్రాంతాల్లో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాల్లో రోడ్డు భద్రతా పార్కులు ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దీనివలన రోడ్లపై కార్లు, బైకులు నిలుపుదల చేయకుండా నిరోదించవచ్చని అన్నారు. పలు రద్దీ కూడళ్లు వెడల్పు పనులు త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికారులకు తెలిపారు .

సింహాచలం వద్ద బీఆర్టీఎస్ పనుల పురోగతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల పై మొక్కల ట్రిమ్మింగ్ పనులు ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రొనైజేషన్ పనులు పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. మింది జంక్షన్ వద్ద రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని తెలిపారు . ఆర్టీసీ డ్రైవర్లకు భద్రతా పరమైన శిక్షణా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని , అవసరమైన చోట స్థలాలు గుర్తించి బస్ షెల్టర్స్ నిర్మించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు ఆదేశించారు . రోడ్లకు ఇరువైపులా పెద్ద సైజులో సూచిక బోర్డులను , అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్ , రంబుల్ స్ట్రిప్పులు ఏర్పాటుచేయాలని ఎన్ హెచ్ అధికారులకు ఆదేశించారు . అదేవిదంగా ప్రమాదకరంగా ఉన్న హెయిరింగ్స్ , వినియోగంలో లేని సిగ్నల్ లైట్లు , వైర్లు తొలగించాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు .

మానవ తప్పిదాలతోనే అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు . మద్యం సేవించి , హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా, సెల్ ఫోన్ వినియోగిస్తూ ఆయా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున (మిగతా 2లో)

ప్రధానిచే కోజికోడ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విజయవాడ, (పీఐబీ): కర్ణాటకలోని కోడెకల్‌లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. కోడెకల్‌లో సాగునీరు, తాగునీరు, జాతీయ రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టనున్న యాద్గిర్ బహుళ-గ్రామ తాగునీటి సరఫరా పథకం నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. సూరత్-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే ఎన్ హెచ్ -150సీ లో 65.5 కి.మీ విభాగం (బడదల్ నుంచి మరదగిఎస్ ఆంటోవరకు) , నారాయణపూర్ లెఫ్ట్ బ్యాంక్ కాలువ - పాడిగింపు పునరుద్ధరణ మరియు ఆధునికీకరణ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధానమంత్రి కర్ణాటక ప్రజల చూపిస్తున్న ప్రేమ, ఆదరణ లకు కృతజ్ఞత తెలిపారు. ప్రజల ఆదరణ, ప్రేమ తమకు బలం కలిగిస్తున్నాయని అన్నారు. తన ప్రసంగంలో ప్రధానమంత్రి యాద్గిర్ పురాతన చరిత్రను ప్రస్తావించారు.పురాతన రట్టిహళ్లి కోట పూర్వీకుల సామర్థ్యం ప్రాచీన సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రతిబింబిస్తుందని అన్నారు. స్వరాజ్యం కోసం పోరాడి, సుపరిపాలన అందించిన మహారాజు వెంకటప్ప నాయక్ దేశం అంతటా గుర్తింపు గౌరవం పొందారని అన్నారు. "ఈ వారసత్వ సంపద చూసి ప్రతి ఒక్కరూ గర్వపడాలి" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఈరోజు శంకుస్థాపన చేసిన రోడ్లు, నీటి సంబంధించిన ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు భారీ ప్రయోజనాలను అందిస్తాయని ప్రధాని అన్నారు. సూరత్ చెన్నై కారిడార్ కర్ణాటక భాగం నిర్మాణ పనులు ఈ రోజు ప్రారంభమయ్యాయి. దీనివల్ల యాద్గిర్, రాయచూర్ మరియు కల్బుర్గి తో సహా అనేక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు జీవన సౌలభ్యం అందించి ఉపాధి, ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధికి తోడ్పడుతుంది.ఉత్తర కర్ణాటకలో (మిగతా 2లో)

పాడి పరిశ్రమ అభివృద్ధికి తులసీరావు విశేష కృషి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పాడి పరిశ్రమ అభివృద్ధికి విశాఖ డెయిరీ చైర్మన్ స్వర్ణీయ ఆదారి తులసీరావు అవిరాళ కృషి చేశారని టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం యలమంచిలిలో ఏర్పాటు చేసిన తులసీరావు సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనేకమంది పాడి రైతులకు ఆర్థిక స్వావలంభన కలిగించారని తులసీరావు సేవలను శ్లాఘించారు. తులసీరావు కుమారుడు ఆదారి ఆనంద్ కుమార్, కుటుంబ సభ్యులకు సుబ్బారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్నాథ్, విప్ కరణం ధర్మశ్రీ., ఎమ్మెల్యేలు (మిగతా 2లో)

నాడి జ్యోతిష్యులు మురపాక కాళిదాసు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సద్గురు కృష్ణయాజి అనుగ్రహంతోప్రముఖ నాడీ జ్యోతిష్యులు , విద్యా సర్వమంగళాదేవి పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసు యాజి అధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తానా తెలుగు అసోసియేషన్ నార్త్ అమెరికా మాజీ ప్రెసిడెంట్ సతీష్ వేమన పార్వతీపురం మన్యం జిల్లా చెందిన ప్రముఖ నాడీ జ్యోతిష్యులు, విద్యా సర్వమంగళాదేవి పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసు యాజి అధ్వర్యంలో శేష వస్త్రం తో స్థానిక దుర్గ చెట్టు వద్ద అమ్మవారిని ద ర్శించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన తానా తెలుగు అసోసియేషన్ నార్త్ అమెరికా మాజీ ప్రెసిడెంట్ సతీష్ వేమన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మళ్లీ అమ్మవారిని (మిగతా 2లో)

సలహాదారుల వివాదంపై ఏపీ హైకోర్టు ఫైర్!

ఏపీలో వైసీపీ సర్కార్ సలహాదారుల నియామకం వ్యవహారం మరోసారి హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సలహాదారుల నియామకంపై జరుగుతున్న రచ్చపైనా హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇద్దరు సలహాదారుల నియామకంపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

ఏపీలో సలహాదారుల నియామకాల వ్యవహారంపై ఇవాళ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. దేవాదాయశాఖ సలహాదారుడు శ్రీకాంత్ నియామకంతో పాటు ఉద్యోగుల సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి నియామకంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్లు, ఏపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఏవైనా రాజకీయాలుంటే బయటే చూసుకోవాలని హైకోర్టు సూచించింది. రాజకీయాలను (మిగతా 2లో)

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
శ్రీమాత్రే నమః
పరమగురువుల దివ్యాశీస్సులతో

కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్లా దీదాగారి గారు
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె. గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎం. రావు గారు

శ్రీ శక్తి పంచాయతీన యోగ పూర్వక
సౌందర్యలహరి ప్రవచన మహోత్సవములు
ABC పార్క్, (వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే
తేది : 04-02-2023 నుండి తేది 12-02-2023 వరకు
ప్రతిరోజు సాయంత్రం గం॥ 6.30 నుండి గం॥ 8.30 వరకు
"సౌందర్యలహరి ప్రవచనములు" నిర్వహించబడును
ప్రతిరోజు సాయంత్రం 5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును.
గమనిక : ప్రతిరోజు ఉదయం 8.00 గం॥ల నుండి
మధ్యాహ్నం 1.00 వరకు విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టర్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

04-02-2023 శనివారం	యాగశాల ప్రవేశం, ఋత్విక్ వరణం
05-02-2023 ఆదివారం	పుత్రకామేష్టి హవనము
06-02-2023 సోమవారం	సామూహిక శ్రీ రామ దేవుని వ్రతాలు
07-02-2023 మంగళవారం	శ్రీ హనుమత్ పూజ
08-02-2023 బుధవారం	సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతాలు
09-02-2023 గురువారం	సౌందర్యలహరి శ్లోకపారాయణతో కూడిన కుంకుమార్చనలు, సామూహిక ఉపనయనములు.
10-02-2023 శుక్రవారం	శ్రీ లలితా సహస్రనామ సామూహిక కుంకుమార్చనలు
11-02-2023 స్థిరవారం	సామూహిక స్థిరవార శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వ్రతాలు
12-02-2023 ఆదివారం	"మహా పూర్ణాహుతి"

ఇట్లు
శ్రీ కందాళ వేంకటసత్యత్మామ్
శ్రీమతి అరుణా గాయత్రి సెల్ : 9160885953
శ్రీమాత భక్త బృందం, విశాఖపట్నం.

సొంతింటి కలను నిజం చేయాలంటే ప్రోత్సాహకాలు ప్రకటించాలి

ప్రపంచవ్యాప్తంగా మాంద్యం భయాలు బలపడుతున్నాయి. భౌగోళిక రాజకీయ అస్థిరతలు అందోళన కలిగిస్తున్నాయి. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతోంది. పైగా ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ సర్కార్‌కు ఇదే చివరి పూర్తిస్థాయి బడ్జెట్. ఈ నేపథ్యంలో వివిధ రంగాలు కొత్త పద్దుపై ఆశలు పెట్టుకున్నాయి. ముఖ్యంగా సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకుంటున్న అనేక మంది స్థిరాస్తి పరిశ్రమకిచ్చే ప్రోత్సాహాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

2022లో ఇళ్ల విక్రయాలు 50 శాతం పుంజుకున్నాయి. అందుబాటు ధరలో ఇళ్లు, ఆరంభంలో తక్కువ వడ్డీరేటు వద్ద రుణాలు, కొవిడ్ ప్రభావం నుంచి తేరుకున్న వర్గాల నుంచి గిరాకీ వంటి మిశ్రమ వాతావరణం నేపథ్యంలో రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ గణేజాది గణనీయంగా పుంజుకుంది. ఈ జోరును ఇలాగే కొనసాగించి.. సామాన్యుల సొంతింటి కలను నిజం చేయాలంటే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజా బడ్జెట్‌లో పలు ప్రోత్సాహకాలు ప్రకటించాలని నిపుణులు కోరుతున్నారు.

గృహరుణ ఆర్థతల సులభతరం..

ద్రవ్యోల్బణం మంటను తగ్గించడానికి ఆర్‌బీఐ వడ్డీరేట్లను పెంచుతోంది. కానీ, అది గృహ రుణ గ్రహీతలకు మాత్రం భారంగా మారింది. నెలవారీ కిస్తీలు పెరిగి సామాన్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు కొత్తగా రుణం తీసుకొని ఇల్లు కొనాలనుకునేవారు తమ ప్రణాళికల్ని వాయిదా వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రుణ అర్థతల్లో కొన్ని సడలింపులు చేయాల్సిన అవసరం ఉందని స్థిరాస్తి నిపుణులు కోరుతున్నారు. బ్యాంకులు ప్రస్తుతం మార్కెట్ విలువపై 80 శాతం వరకు రుణాన్ని మంజూరు చేస్తున్నాయి. ఈ మొత్తాన్ని మరింత పెంచాలని కోరుతున్నారు. దీనికోసం అర్థత ప్రక్రియను సులభతరం చేయడం వంటి ఇతర నిర్ణయాలు బడ్జెట్‌లో ప్రతిపాదించాలని సామాన్యులు కోరుతున్నారు.

వడ్డీపై రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు..

ప్రస్తుతం ఇళ్ల కొనుగోలుదారులు గృహరుణంపై చెల్లించే వడ్డీలో రూ.2 లక్షల పై పన్ను మినహాయింపు పొందుతున్నారు. ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 24(బి) కింద ఈ వెసులుబాటును పొందుతున్నారు. 2016- 17 నుంచి ఈ పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. ఈ నేపథ్యంలో ఈసారి ఈ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

గృహరుణానికి ప్రత్యేక '80సీ'..

వడ్డీతో పాటు గృహరుణ అసలుపై కూడా సెక్షన్ 80సీ కింద రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తోంది. అయితే, సెక్షన్ 80సీ ఇతర పెట్టుబడులకు కూడా ఇది వర్తిస్తుంది. గృహరుణ అసలు మొత్తంతో పాటు వాటిని కూడా కలిపి రూ.1.5 లక్షలపై వరకు మినహాయింపు ఉంటుంది. ఈ నేపథ్యంలో 80సీ మినహాయింపును ఇతర పెట్టుబడులను నుంచి వేరుచేసి గృహరుణ అసలుపై ప్రత్యేక మినహాయింపునివ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

ఆ మొత్తం రూ.75 లక్షల వరకు..

ప్రస్తుతం రూ.45 లక్షలు అంతకంటే తక్కువ విలువ చేసే ఇళ్లను అందుబాటు ధరలో ఇళ్ల (అఫర్డబుల్ హౌసింగ్) కేటగిరీ కింద పరిగణిస్తున్నారు. వీరికి ప్రత్యేకంగా కొన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో ఉన్న ధరలను పరిగణనలోకి తీసుకొని రూ.45 లక్షల పరిమితిని రూ.75 లక్షల వరకు పెంచడం ద్వారా మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందని స్థిరాస్తి వర్గాలు చెబుతున్నాయి.

దీర్ఘకాల మూలధన లాభాలపై ఉపశమనం..

ప్రస్తుతం ఉన్న ఇంటిని విక్రయించడం వల్ల వచ్చిన దీర్ఘకాల మూలధన లాభాలను ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం కొత్త ఇల్లు కొనుగోలు లేదా నిర్మాణానికి వినియోగించొచ్చు. ఆ డబ్బుతో నిర్మాణంలో ఉన్న ఇంటిని కూడా కొనుగోలు చేయొచ్చు. అయితే, దాని నిర్మాణం మూడేళ్లలోగా పూర్తయితేనే పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ప్రస్తుత ప్రాజెక్టుల నిర్మాణ కార్యకలాపాలో వివిధ కారణాల వల్ల జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో ఈ కాలపరిమితిని ఐదేళ్లకు పొడిగించాలని విజ్ఞప్తులు వస్తున్నాయి.

జీఎస్‌టీ మినహాయింపులు..

ప్రస్తుతం స్టీల్‌పై 18 శాతం, సిమెంట్‌పై 28 శాతం జీఎస్‌టీ కొనసాగుతోంది. దీంతో నిర్మాణ వ్యయాలు పెరిగి ఆ భారాన్ని కొనుగోలుదారులపై మోపాల్సి వస్తుందని స్థిరాస్తి వర్గాలు తెలిపాయి. ఫలితంగా ధరలు పెరిగి కొనుగోలు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదని వాపోతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉపయోగించే వస్తువులపై జీఎస్‌టీ తగ్గించాలని కోరుతున్నారు. మరోవైపు వీటిపై చెల్లించిన పన్నును రీయింబర్స్ చేసుకోవడానికి 'ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్'ను తిరిగి ప్రవేశపెట్టాలనే డిమాండ్ కూడా డెవలపర్ల నుంచి వినిపిస్తోంది.

పీఎంఏపైకి అధిక కేటాయింపులు..

భారత్‌లో సామాన్యుల సొంతింటి కలను నిజం చేయడంలో 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' వంటి పథకాలు కీలక పాత్రపోషిస్తున్నాయని 'ఇక్రా' ఇటీవల ఓ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. దేశంలో ప్రస్తుతం దాదాపు 4.6 లక్షల ఇళ్లకు ఈ పథకం కింద ప్రోత్సాహకాలు అందించాల్సి ఉందని ఇక్రా తెలిపింది.

ల్యాండ్ బ్యాంక్ మానిటైజ్..

ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల వద్ద పెద్దఎత్తున ల్యాండ్ బ్యాంక్ ఉందని ఇక్రా తెలిపింది. దీన్ని మానిటైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఫలితంగా స్థిరాస్తి ప్రాజెక్టుల అభివృద్ధికి మరింత స్థలం అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. ఫలితంగా గిరాకీ అనుగుణంగా నిర్మాణాలు జరుగుతాయని తెలిపింది. ధరల నియంత్రణకు ఇది దోహదం చేస్తుందని పేర్కొంది.

పంచాంగం

శుక్రవారం 20-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : బ. త్రయోదశి ఉ. 07.56
నక్షత్రం : మూల ఉ. 11.18
వర్జ్యం : ఉ. 09.44 ల 11.14 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

కారుణ్య నియామకాల కింద ఉద్యోగం పొందిన అభ్యర్థులు అంకిత భావంతో పనిచేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వర్తించి జాలర్లకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటింబీకులకు గురువారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్ల కారుణ్య నియామకం కింద 13 మందికి జూనియర్ సహాయకులుగాను ఒకరికి ఆఫీస్ సబార్డినేట్నాను ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్ల మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కలెక్టరు కృతికా శుక్ల.. అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జిఎస్.ఎన్.ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పీడీపీ చర్యలు: కలెక్టర్

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా ముమ్మరంగా చేపట్టాలన్నారు . జిల్లాలో గత సంవత్సరం డ్రంక్ అండ్ డ్రైవ్ క్రింద 8770 కేసులు నమోదు జరిగిందని , వీరిలో 142 మందికి జైలు శిక్షలు పడేటట్లు పేర్కొన్నారు . 1407 మంది కమ్యూనిటీ సేవ విధులు చేసారని తెలిపారు.

రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి అదుకోనే వారికి రూ.ఐదు వేల చొప్పున పారితోషికాన్ని అందించే విషయంపై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదం జరిగిన తొలిగంటలో ఆసువత్రికి తరలించి ప్రాణాలు కాపాడేవారికి నగదుతోపాటు ప్రసంశాపత్రాన్ని అందిస్తామన్నారు. ఎవరైనా తమంతటి తాముగా బాధితుల్ని నేరుగా ఆసువత్రికి తరలిస్తే పూర్తివివరాలను ఆసువత్రి వారే నేరుగా పోలీసులకు తెలియపర్చడం జరుగుతుందన్నారు. ప్రమాదం గురించి మొట్ట మొదటిగా ఎవరైనా పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునన్నారు . ఈ విషయంలో సమాచారం అందించిన వారికి ఇబ్బంది లేకపోవడంతో పాటు రూ. ఐదు వేలు పారితోషికం, ప్రసంశా పత్రాన్ని పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజారత్నం గత సమావేశం నుండి ఇప్పటి వరకు చేసిన పనులని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో ఎ సి పి శరత్ కుమార్ , జిఏఎంసీ ఎస్ ఈ సత్యనారాయణ , ఆర్అండ్బి ఎస్ఇ జాన్ సుధాకర్ , పంచాయతీరాజ్ ,ఎపిఇపిడిసిఎల్ , డిటిసి కార్యాలయం సిబ్బంది , వైద్య ఆరోగ్య శాఖ , పలువురు ఎన్హెచ్, పోలీస్, ఆర్టిసి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి తులసిరావు విశేష కృషి

అవంతి శ్రీనివాసరావు, కురసాల కన్నబాబు, యు.వి.రమణమూర్తిరాజు, తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నాడి జ్యోతిష్యులు మురపాక కాళిదాసు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

దర్శించుకోవాలని ఆయన మాటల్లో చెప్పారు. అనంతరం మురపాక కాళిదాసు యాజిని దుస్సాలువతో సన్మానించి ఆశీర్వచనం తీసుకున్నారు. దీనిలో భాగంగా 2014 నుండి ఎందరో రాజకీయ ప్రముఖులు వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోమాలు, నిర్వహించి ఎన్ని కార్యాలు సిద్ధించాయంటు, తద్వారా ఉన్నతమైన స్థానాల్లో ఈరోజు ఉన్నారని యాజి అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

సలహాదారుల వివాదంపై ఏపీ హైకోర్టు ఫైర్!

కోర్టు వరకూ తీసుకురావద్దని సూచించింది. రాజకీయాలు తీసుకొస్తే ఎలా హ్యాండిల్ చేయాలో మాకు తెలుసని హెచ్చరించింది.

హైకోర్టు హెచ్చరికలపై స్పందించిన అడ్వకేట్ జనరల్ శ్రీరాం సుబ్రహ్మణ్యం.. నిష్టాతులైన వారినే సలహాదారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోబోయే ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని కోర్టుకు తెలిపారు. కాబట్టి వారి నియామకం విషయంలో మెరిట్స్ పై వాదనలు వినిపిస్తామని హైకోర్టుకు వెల్లడించారు. దీంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. ఉద్యోగుల టీసీ, డీసీ కోసం మరో సలహాదారుడిని నియమిస్తారా? అని ప్రశ్నించింది. ఈ సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారమని హైకోర్టు ధర్మాసనం తెలిపింది.

ప్రధానిచే కోజికోడ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

అభివృద్ధి పనులు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి అభినందించారు.

రానున్న 25 ఏళ్లు దేశానికి, ప్రతి రాష్ట్రానికి 'అమృత్ కాలం ' అని ప్రధాని అన్నారు. "ఈ అమృత కాలం సమయంలో వికసిత భారతదేశం నిర్మాణం జరగాలి. . ప్రతి వ్యక్తి, కుటుంబం రాష్ట్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు మాత్రమే లక్ష్య సాధన జరుగుతుంది. వ్యవసాయంలో రైతు, పరిశ్రమల రంగంలో పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే భారతదేశం అభివృద్ధి చెందుతుంది. పంట దిగుబడి పెరిగి, పరిశ్రమల ఉత్పత్తి ఎక్కువ అయినప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతుంది. గతంలో అనుసరించిన ప్రతికూల అనుభవాలు, విధానాలను సమీక్షించి సరైన నిర్ణయాలు తీసుకోవాలి " అని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణ ఉత్తర కర్ణాటకలోని యాదగిరి ఒక ఉదాహరణ అని ప్రధానమంత్రి అన్నారు. గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాల వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.అభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు, వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని అన్నారు. యాదిర్ మరియు ఇతర జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించిన గత ప్రభుత్వాలు బాధ్యత నుంచి తప్పుకున్నాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. గత పాలక ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు అనుసరించి పాల్పుడి విద్యుత్తు , రోడ్డు మార్గాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలను పట్టించుకోలేదని ఆక్షేపించారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి, ప్రాధాన్యత అంశాల అమలు కోసం కృషి చేస్తున్నదని శ్రీ నరేంద్ర మోదీ వివరించారు. ప్రభుత్వ దృష్టి దృష్టి కేవలం అభివృద్ధిపైనే ఉందని, ఓటు బ్యాంకు రాజకీయాలపై లేదని ప్రధాని స్పష్టం చేశారు. "దేశంలో ఒక జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉంటే , దేశం అభివృద్ధి చెందదు" అని ప్రధాన మంత్రి అన్నారు ప్రస్తుత ప్రభుత్వం . అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ, యాదిగ్‌తో సహా వంద ఆకాంక్ష గ్రామాలఅభివృద్ధికి కార్యక్రమాలు ప్రారంభించింది అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాలలో సుపరిపాలన, అభివృద్ధికి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రధాన మంత్రి అన్నారు. యాదిగ్ 100లో శాతం పిల్లలకు టీకాలు వేయించారని, పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని, జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్లు, ఉమ్మడి సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలియజేసారు. గ్రామ పంచాయతీలకు డిజిటల్ సేవలు అందించడానికి ప్రత్యేక కేంద్రాలు పనిచేస్తున్నాయని ప్రధాని అన్నారు. " ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, రవాణా లాంటి 10 అంశాలు కీలక అంశాలుగా ఉంటాయి. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో అత్యుత్తమ 10 జిల్లాలో యాదిగ్ ఒకటి" అని ప్రధాన మంత్రి తెలిపారు. అనేక రంగాల్లో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని ప్రధాన మంత్రి అభినందించారు.

21వ శతాబ్దపు భారతదేశ అభివృద్ధిలో నీటి భద్రత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. సరిహద్దు, తీరప్రాంత మరియు అంతర్గత భద్ర తతో సమానంగా నీటి భద్రత నిలుస్తుందని అన్నారు."సమన్వయ పరిష్కారం, అభివృద్ధి విధానంతో డబుల్ ఇంజన్ ప్రభుత్వం పని చేస్తోంది" అని ఆయన చెప్పారు. 2014 నాటికి పెండింగ్‌లో ఉన్న 99 నీటిపారుదల పథకాలలో 50 ఇప్పటికే పూర్తయ్యాయి అని తెలిపిన ప్రధానమంత్రి పథకాల పరిధి విస్తరించామని చెప్పారు. కర్ణాటకలో కూడా ఇలాంటి ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి.10,000 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన నారాయణపూర్ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విస్తరణ,ఆధునీకరణ, పునర్జీవన కార్యక్రమం ద్వారా కమాండ్ ఏరియా లో 4.5 లక్షల హెక్టార్లకు నీరు అందిస్తుంది అని ఆయన తెలియజేశారు. గత 7-8 సంవత్సరాల కాలంలోమైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం 70 లక్షల హెక్టార్లకు పైగా భూమికి నీటి పారుదల సౌకర్యం కలిగించిందని వివరించారు. ' ఒక బొట్టు నీటితో అదనపు పంట ' విధానం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ రోజు ప్రారంభించిన ప్రాజెక్టు కర్ణాటకలో 5 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యం కల్పించి, భూగర్భ జలాలను అభివృద్ధి చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

జోడు ఇంజన్ ల ప్రభుత్వం హయాం లో పూర్తి అయిన పనుల తాలూకు ఉదాహరణల ను గురించి ప్రధాన మంత్రి చెప్పు, మూడున్నర సంవత్సరాల క్రితం అరంభం అయినప్పుడు 'జల్ జీవన్ మిశన్' పద్దెనిమిది కోట్ల గ్రామీణ కుటుంబాల లో కేవలం మూడు కోట్ల కుటుంబాలకే నల్లా నీరు అందేదని తెలిపారు. "ప్రస్తుతం ఈ తరహా గ్రామీణ కుటుంబాల సంఖ్య పదకొండు కోట్ల కు పెరిగిందని" ఆయన చెప్పారు. "మళ్ళీ ఇందులో, ముప్పై అయిదు లక్షల కుటుంబాలు కర్నాటక లో ఉన్నాయి" అని ఆయన అన్నారు. యాద్ గీర్ మరియు రాయ్ చుర్ లలో ప్రతి కుటుంబానికి నల్లా నీరు సదుపాయం చూసినప్పుడు అది యావత్తు దేశం లో మరియు కర్నాటక లో మొత్తం మీద సగటు కంటే అధికం గా ఉంది అని ఆయన వెల్లడించారు.

ఈ రోజు న ప్రారంభం అయిన పథకాల ను గురించి ప్రధాన మంత్రి చెప్పు, యాద్ గీర్ లో ప్రతి ఇంటి కి నల్లా నీటిని అందించే లక్ష్యం జోరందుకోగలదని తెలియ జేశారు. భారతదేశం లో జల్ జీవన్ మిశన్ ప్రభావం వల్ల ప్రతి ఏటా 1.25 లక్షల కు పైగా బాలల యొక్క ప్రాణాల ను కాపాడటం సాధ్యపడుతుందని ఒక అధ్యయనం లో తేలిందన్నారు. హర్ ఘర్ జల్ ప్రచారోద్యమం యొక్క ప్రయోజనాల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, రైతుల కు కేంద్ర ప్రభుత్వం 6,000 రూపాయల ను పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పథకం లో భాగం గా ఇస్తుంటే, దానికి తోడు 4,000 రూపాయల ను కర్నాటక ప్రభుత్వం ఇస్తోందని, అంటే రైతుల కు అందే ప్రయోజనాలు రెండింతలు గా ఉన్నాయని స్పష్టం చేశారు. "యాద్ గీర్ లో దాదాపు గా 1.25 లక్షల రైతు కుటుంబాలు సుమారు 250 కోట్ల రూపాయల నిధుల ను పిఎమ్ కిసాన్ నిధి నుండి అందుకొన్నట్లు" ప్రధాన మంత్రి చెప్పారు.

డబల్ ఇంజన్ ప్రభుత్వం గురించి ప్రధాన మంత్రి మరింత గా వివరిస్తూ, కేంద్రం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్ట గా, కర్నాటక ప్రభుత్వం విద్య నిధి పథకాల ద్వారా పేద విద్యార్థుల ను ఆదుకొంటోందన్నారు. కేంద్రం ప్రగతి చక్రాన్ని ముందుకు కదిలేటట్లు చూస్తోందని, కర్నాటక ఇన్ వెస్టర్ లకు రాష్ట్రాన్ని ఆకర్షణీయం గా మార్చుతోందని ఆయన అన్నారు. "నేత కార్మికుల కు ముద్ర పథకం ద్వారా కేంద్రం అందిస్తున్న సహాయాని కి కర్నాటక ప్రభుత్వం తన వంతు గా మరికొంత మొత్తాన్ని ఇస్తోందని" ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక సంవత్సరాలు గడచినప్పటికీ ఏదైనా ఒక ప్రాంతం, ఒక వర్గం, ఒక వ్యక్తి ఇంకా లోటుపాటుల ను ఎదుర్కొంటూ ఉన్నట్లయితే గనుక, అటువంటి సందర్భాల లో ప్రస్తుత ప్రభుత్వం వారికి గరిష్ఠ ప్రాధాన్యాన్ని ఇస్తోందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. మన దేశం లో కోట్ల కొద్దీ చిన్న రైతులు దశాబ్దాల తరబడి ప్రతి సౌకర్యాని కి అమడ దూరం లో ఉండిపోయారని, ఈ విషయం లో ప్రభుత్వ విధానాల లో ఎటువంటి ప్రయాస చోటు చేసుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం, ఈ చిన్న రైతు దేశ వ్యవసాయ విధానం యొక్క అతి పెద్ద ప్రాథమ్యం గా ఉన్నారని ప్రధాన మంత్రి తెలిపారు. రైతుల కు యంత్రాల ను అందించడం ద్వారా సాయపడటం, వారిని డ్రోన్ ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన దిశ గా తీసుకు పోవడం, నానో యూరియా వంటి రసాయనిక ఎరువుల ను సమకూర్చడం, ప్రాకృతిక వ్యవసాయాని కి ప్రోత్సాహాన్ని ఇవ్వడం, చిన్న రైతుల కు కిసాన్ క్రెడిట్ కార్డుల ను మంజూరు చేయడం, అంతేకాకుండా, పశు పోషణ, చేపల పెంపకం, ఇంకా తేనెటీగల పెంపకం లలో ఊతాన్ని అందించడం వంటి కార్యక్రమాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు.

ఈ ప్రాంతాన్ని పప్పుధాన్యాల నిలయం గా తీర్చిదిద్దినందుకు స్థానిక రైతుల ను ప్రధాన మంత్రి మెచ్చుకొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల లో ఎమ్ఎస్ ఏ లో భాగం గా 80 రెట్ల మేరకు పప్పు ధాన్యాల ను సేకరించడమైందని ఆయన వెల్లడించారు. పప్పుధాన్యాల ను పండించే రైతులు గడచిన 8 సంవత్సరాల లో 60 వేల కోట్ల రూపాయల ను అందుకొన్నారని, 2014వ సంవత్సరాని కి పూర్వం ఈ మొత్తం కేవలం కొన్ని వందల కోట్ల రూపాయలు గా ఉండేదన్నారు.

2023వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం గా ప్రకటించిన సంగతి ని ప్రధాన మంత్రి ప్రస్తావించి, జొన్న, ఇంకా రాగి వంటి ముతక ధాన్యాలు కర్నాటక లో సమృద్ధి గా ఉత్పత్తి చేయడం జరుగుతోందన్నారు. ఈ కోవ కు చెందిన పోషక విలువలు కలిగిన ముతక ధాన్యాల ఉత్పత్తి ని పెంచడం తో పాటుగా, వాటిని ప్రపంచవ్యాప్తం గా ప్రోత్సహించడానికి జోడు ఇంజన్ ల ప్రభుత్వం కంకణం కట్టుకొందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం లో కర్నాటక ప్రభుత్వం ఒక ప్రముఖమైన పాత్ర ను పోషించగలదన్న నమ్మకాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

జంట ఇంజన్ ల ప్రభుత్వం ప్రయోజనాలు కర్నాటక లో సంధానం పరం గా అందించేటటువంటి ప్రయోజనాల ను గురించి ప్రధాన మంత్రి పేర్కొంటూ, అది పరిశ్రమ కు, పర్యటన కు మరియు వ్యవసాయాని కి సమాన ప్రాధాన్యం కలిగిన అంశం అన్నారు. సూరత్ -చెన్నై ఇకనామిక్ కారిడార్ పూర్తి అయిందంటే గనుక ఉత్తర కర్నాటక లో చాలా ప్రాంతాలు లాభపడతాయని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. అప్పుడు ఉత్తర కర్నాటక లోని పర్యాటక ప్రదేశా కు, తీర్థయాత్ర లకు చేరుకోవడం దేశ ప్రజల కు సులభతరం గా మారుతుందని, దీని ద్వారా యువత కు సరికొత్త గా వేల కొద్దీ ఉద్యోగాలు మరియు స్వతంత్రోపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. "జోడు ఇంజన్ ల ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన పై శ్రద్ధ వహిస్తుంది, అలాగే సంస్కరణల విషయం లోను శ్రద్ధ వహిస్తుంది, దీనితో కర్నాటక ఇన్వెస్టర్ ల ఎంపిక గా అవతరిస్తుంది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం లో పెట్టుబడి పెట్టడానికి ప్రపంచం అంతటా ఉత్సుకత వ్యక్తం అవుతున్న కారణం గా, ఈ విధమైన పెట్టుబడులు రాబోయే కాలం లో మరింత అధికం అయ్యేందుకు అస్కారం ఉంది అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నవారి లో కర్నాటక గవర్నరు శ్రీ థావర్ చంద్ గహ్ లోత్, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై, సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా లతో పాటు, కర్నాటక ప్రభుత్వాని కి చెందిన మంత్రులు, తదితరులు ఉన్నారు.

ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా త్రాగు నీరు అందించాలన్న ప్రధాన మంత్రి దార్శనికత ను సాకారం చేయటం లో భాగం గా జల్ జీవన్ మిశన్ కింద యాద్ గీర్ బహుళ గ్రామ త్రాగునీటి సరఫరా పథకాని కి యాద్ గీర్ జిల్లా కొడెకల్ దగ్గర శంకుస్థాపన చేయడమైంది. ఈ పథకం కింద 117 ఎంఎల్ డి నీటి శుద్ధి ప్లాంట్ ను నిర్మిస్తారు. 2050 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా యాద్ గీర్ జిల్లా లోని మూడు పట్టణాలు, 700 గ్రామాల కు పైగా దాదాపు 2.3 లక్షల ఇళ్ళకు త్రాగు నీరు అందించనుంది.

ప్రధాన మంత్రి ఈ కార్యక్రమం లో భాగం గా నారాయణ పూర్ ఎడమ కాలువ విస్తరణ, పునర్ నవీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టు (ఎన్ఎల్ బిసి - ఇఆర్ఎమ్) ను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు కాలువల సామర్థ్యం 10,000 క్యూసెక్కులు. ఈ నీటి తో 4.5 లక్షల హెక్టార్ లకు సాగు నీరు అందించవచ్చు. దీనివలన కలబురిగి, యాద్ గీర్, విజయ పుర్ జిల్లాల లోని 560 గ్రామాల కు చెందిన మూడు లక్షల మంది రైతుల కు లబ్ధి చేకూరుతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు 4700 కోట్ల రూపాయలు.

అదే విధంగా ఎన్ హెచ్-150సి లో 65.5 కిలో మీటర్ ల సెక్షన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ఆరు లేన్ ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ ప్రాజెక్టు సూరత్-చెన్నై ఎక్స్ ప్రెస్ వే లో భాగం కానుంది. దీన్ని దాదాపు 2,000 కోట్ల రూపాయల తో నిర్మిస్తున్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 20-01-2023

వయస్సు దాటుతున్న వేళ

1. ఈ సమయం ఇన్నాళ్ళు సంపాదించినదీ, దాచుకున్నదీ తీసి ఖర్చు పెట్టె వయసు.తీసి ఖర్చు పెట్టి జీవితాన్ని ఎంజాయ్ చెయ్యండి.

దాన్ని ఇంకా దాచి అలా దాచడానికి మీరు పడిన కష్టాన్ని, కోల్పోయిన ఆనందాలనూ మెచ్చుకునేవారు ఎవరూ ఉండరు అనేది గుర్తు పెట్టుకోండి

2. మీ కొడుకులూ, కోడళ్ళు మీరు దాచిన సొమ్ముకోసం ఎటువంటి ఆలోచనలు చేస్తున్నారో? ఈ వయసులో ఇంకా సంపాదించిలి లేనమ్మకాలనూ, ఆందోళనలూ కొని తెచ్చుకోవడం అవసరమా?

ప్రశాంతంగా ఉన్నది అనుభవిస్తూ జీవితం గడిపితే చాలదా?

3. మీ పిల్లల సంపదనలూ, వాళ్ళ పిల్లల సంపదనల గురించిన చింత మీకు ఏల? వాళ్ళ గురించి మీరు ఎంత వరకూ చెయ్యాలో అంతా చేశారుగా? వాళ్లకి చదువు, ఆహారం, నీడ మీకు తోచిన సహాయం ఇచ్చారు. ఇపుడు వాళ్ళు వాళ్ళ కాళ్ళమీద నిలబడ్డారు.ఇంకా వాళ్ళకోసం మీ ఆలోచనలు మానుకోండి. వాళ్ళ గొడవలు వాళ్ళను పడనివ్వండి.

4. ఆరోగ్యవంతమైన జీవితం గడపండి. అందుకోసం అధిక క్రమ పడకండి. తగిన మోతాదులో వ్యాయామం చెయ్యండి. (నడక, యోగా వంటివి ఎంచుకోండి) తృప్తిగా తినండి. హాయిగా నిద్రపొండి. ఆనారోగ్య పాలుకావడం ఈ వయసులో చాలా సులభం, ఆరోగ్యం నిలబెట్టుకోవడం కష్టం. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని గమనించుకుంటూ ఉండండి. మీ వైద్య అవసరాలూ, ఆరోగ్య అవసరాలూ చూసుకుంటూ ఉండండి. మీ డాక్టర్ తో టచ్ లో ఉండండి. అవసరం అయిన పరీక్షలు చేయించుకుంటూ ఉండండి. (ఆరోగ్యం బాగుండి అని దెస్ట్ లు మానేయకండి)

5. మీ భాగస్వామికోసం ఖరీదైన వస్తువులు కొంటూ ఉండండి. మీ సొమ్ము మీ భాగస్వామితో కాక ఇంకెవరితో అనుభవిస్తారు?లి గిగర్తుంచుకోండి ఒకరోజు మీలో ఎవరో ఒకరు రెండో వారిని వదిలిపెట్టవలసి వస్తుంది. మీ డబ్బు అప్పుడు మీకు ఎటువంటి ఆనందాన్ని ఇవ్వదు. ఇద్దరూ కలిసి అనుభవించండి.

6. చిన్న చిన్న విషయాలకు ఆందోళన పడకండి. ఇప్పటివరకూ జీవితం లో ఎన్ని ఒత్తిడులను ఎదుర్కొన్నారు. ఎన్ని ఆనందాలూ, ఎన్ని విషాదాలూ చవి చూశారు. అవి అన్నీ గతం.

మీ గత అనుభవాలు మిమ్మల్ని వెనక్కులాగేలా తలచుకుంటూ ఉండకండి, మీ భవిష్యత్తును భయంకరంగా ఊహించుకోకండి. ఆ రెండిటివలన మీ ప్రస్తుత స్థితిని నరకప్రాయం చేసుకోకండి. ఈరోజు నేను ఆనందంగా ఉంటాను అనే అభిప్రాయంతో గడపండి. చిన్నసమస్యలు వాటంతట అవే తొలగిపోతాయి.

7. మీ వయసు అయిపోయింది అనుకోకండి. మీ జీవిత భాగస్వామిని ఈ వయసులో ప్రేమిస్తూనే ఉండండి. జీవితాన్ని ప్రేమిస్తూనే ఉండండి. కుటుంబాన్ని ప్రేమిస్తూనే ఉండండి. మీ పొరుగువారిని ప్రేమిస్తూ ఉండండి.

"జీవితంలో ప్రేమ, అభిమానం, తెలివితేటలూ ఉన్నన్ని నాళ్ళు మీరు ముసలివారు అనుకోలేండి.లి లేనేన ఏమిచెయ్యగలనూ అని ఆలోచించండి. నేను ఏమీ చెయ్యలేను అనుకోకండి"

8. ఆత్మాభిమానంతో ఉండండి (మనసులోనూ బయటా కూడా) హెయిర్ కట్టింగ్ ఎందుకులేలి లిఅనుకోకండి. గోళ్ళు పెరగన్యియ్యలే అనుకోకండి. చర్మసౌందర్యం మీద శ్రద్ధ పెట్టండి. పళ్ళు కట్టించుకోండి. ఇంట్లో పెర్ఫ్యూమ్ లూ, సెంటూ ఉంచుకోండి. బాహ్య సౌందర్యం మీలో అంతః సౌందర్యం పెంచుతుంది అనే విషయం మరువకండి. మీరు శక్తివంతులే!

9. మీకు మాత్రమే ప్రత్యేకం అయిన ఒక స్టైల్స్ ఏర్పరచుకోండి. వయసుకు తగ్గ దుస్తులు చక్కటివి ఎంచుకోండి. మీకు మాత్రమే ప్రత్యేకం అయినట్టుగా మీ అలంకరణ ఉండాలి. మీరు ప్రత్యేకంగా హుందాగా ఉండాలి.

10. ఎప్పటికప్పుడు అపడేట్‌గా ఉండండి. న్యూస్ పేపర్లు చదవండి. న్యూస్ చూడండి. పేస్ బుక్ , వాట్సాప్ లలో ఉండండి. మీ పాత స్నేహితులు మీకు దొరకవచ్చు.

11. యువతరం ఆలోచనలను గౌరవించండి.

మీ ఆదర్శాలూ వారి ఆదర్శాలూ వేరు వేరు కావచ్చు. అంతమాత్రాన వారిని విమర్శించకండి.

సలహాలు ఇవ్వండి, అడ్డుకోకండి. మీ అనుభవాలు వారికి ఉపయోగించేలా మీ సూచనలు ఇస్తే చాలు. వారు వారికి నచ్చితే తీసుకుంటారు. దేశాన్ని నడిపించేది వారే!

12. మా రోజుల్ ... అంటూ అనకండి. మీరోజులు ఇవ్వే! మీరు బ్రతికి ఉన్నన్ని రోజులూ " ఈరోజు నాదే" అనుకోండి.

అప్పటికాలం స్వర్ణమయం అంటూ ఆరోజుల్ బ్రతకకండి. తోటివారితో కలినంగా ఉండకండి.

జీవితకాలం చాలా తక్కువ. పక్కవారితో కలినంగా ఉండి మీరు సాధించేది ఏమిటి? పాజిటివ్ దృక్పథం, సంతోషాన్ని పంచే స్నేహితులతో ఉండండి. దానివలన మీ జీవితం సంతోషదాయకం అవుతుంది. కఠిన మనస్సులతో ఉంటే మీరూ కఠినాత్ములుగా మారిపోతారు. అది మీకు అనందాన్ని ఇవ్వదు. మీరు త్వరగా ముసలివారు అవుతారు.

13. మీకు ఆర్థికశక్తి ఉంటే, ఆరోగ్యం ఉంటే మీ పిల్లలతో మనుములతో కలిసి ఉండకండి. కుటుంబ సభ్యులతో కలిసి ఉండడం మంచిది అని అనిపించవచ్చు. కానీ అది వారి ప్రైవసీకి మీ ప్రైవసీకి కూడా అవరోధం అవుతుంది. వారి జీవితాలు వారివి.

మీ జీవితం మీది. వారికి అవసరం అయినా, మీకు అవసరం అయినా తప్పక పిల్లలతో కలిసి ఉండండి.

14. మీ హాబీలను వదులుకోకండి. ఉద్యోగజీవితంలో అంత ఖాళీ లేదు అనుకుంటే ఇప్పుడు చేసుకోండి.

తీర్థ యాత్రలు చెయ్యండి, పుస్తకపఠనం, డాన్స్, పిల్లినో, కుక్కనో పెంచడం, తోట పెంపకం, పెయింటింగ్ ... రచనా వ్యాసంగం ... ఏదో ఒకటి ఎంచుకోండి.

15. ఇంటిబయటకు వెళ్ళడం అలవాటు చేసుకోండి. కొత్త పరిచయాలు పెంచుకోండి.లి లిపార్కుకి వెళ్లండి, గుడికి వెళ్ళండి, ఏదైనా సభలకు వెళ్ళండి.

కిషోర బాలికలలో రక్త హీనత నివారణకు తగు చర్యలు చేపట్టాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కిషోర బాలికల్లో రక్తహీనత నివారణ దిశగా తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు రక్తహీనత , పోషకాహారం , పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన హీమోగ్లోబిన్ రక్త పరీక్షలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ప్రింగించారు. 10 నుండి 19 సం. వయసు గల కిశోర్ బాలికల ఆరోగ్య పర్యవేక్షణ దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖ కొత్త గా ప్రవేశ పెట్టిన యాప్ లో ఈ పరీక్షల వివరాలను నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. రక్తహీనత గా గుర్తించిన కొందరు విద్యార్థులకు అందుకు గల కారణాలను వివరించి , జాగ్రత్త లు సూచించారు. సమతుల ఆహారాన్ని తీసుకోవాలని , బరువు తగ్గకుండా చూసుకోవాలని ఏవైనా అనారోగ్య లక్ష ణాలు వుంటే వెంటనే వైద్య సిబ్బంది కి తెలియ జేయాలని మొద లగు అంశాలపై డి ఐ ఒ జగన్మోహన్ వివరించారు.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.వి. ప్రసాద్ , పి. పార్వతి , సూపర్ వైసర్స్ పుష్ప , జయ గౌడ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎస్‌యల్‌పిఆర్‌బి పరీక్షలకు కొరకు పకడ్బందీ ఏర్పాట్లు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పోలీస్ అధికారులు, రిజనల్ కోఆర్డినేటర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐ పి ఎస్ పోలీసు రిక్రూట్మెంట్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎ పి ఎస్ యల్ పి ఆర్ బి) వారు 22/01/2023 ఆదివారం నాడు ఉదయం 10.00 గంటల నుండి 01.00 గంటల వరకు నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు భద్రత పరమైన అంశాలపై మరియు ఏర్పాట్లను శిక్షలా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐ పి ఎస్ మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు పోలీసు అధికారులు , రిజనల్ కోఆర్డినేటర్, ఓపరాల్ ఇంచార్జి, నోడల్ ఆఫీసర్స్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది గార్లతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం పరీక్షలు నిర్వహించు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించ వలసిన నియమ నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఆదివారం నాడు నిర్వహించనున్న పోలీస్ రిక్రూట్మెంట్ ఎ పి ఎస్ యల్ పి ఆర్ బి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నామని, ఎలాంటి అనివార్య సంఘటనలకు తావు లేకుండా గట్టి భద్రత చర్యలను చెప్పట్టడం జరిగిందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమించడం జరుగుతుంది. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలీసు అధికారులు, రిజనల్ కోఆర్డినేటర్లతో పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్ష ప్రాయ అభ్యర్థులందరూ నియమ నిబంధనలను పాటిస్తూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షలను ప్రాయపల్పినదిగా ఆకాంక్షించారు.పార్వతీపురం మన్యం జిల్లాలో పరీక్ష రాసే అభ్యర్థులు 4,822 మంది ఉండగా 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లాలో 17, సీతానగరంలో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ప్రుబ్బర్వం వారు దృవీకరించిన ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్సు, ఓటర్ కార్డ్, పాసుపోర్ట్ మరియు పాన్ కార్డ్ మొదలగు వాటిలో ఏదైనా ఒకటి తీసుకొని రావలెను.పరీక్ష 22వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కావడం జరుగుతుంది కావున అభ్యర్థులను 9 గంటల నుండి పరీక్షా కేంద్రానికి అనుమతించబడును.

భారతీయ రైల్వే సంస్థ, విశాఖపట్నం
సికింద్రాబాద్ డివిజనులోని వివిధ పనులకు
www.scr.indianrailways.gov.in నందు మాత్రమే పూరించబడును.

ఇ-టెండర్ నోటీస్ నెం. 402/డిజిటల్/ దక్షిణ/ఎపిఎస్ తేది 19.01.2023

దిగువ పేర్కొనిన పనుల కొరకు దిగువ తెలిపిన పనుల కొరకు 13.02.2023 తేదీ గం. 15:30ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

క్రమ సం. 01 టెండర్ నెం: 2554
ఎస్ఎర్‌డీజెఎన్/ డిజెఎన్ : దక్షిణ పని వివరణ : జంపర్, ఇన్సెర్ట్ & జంపర్, ఎన్‌ఎండీ పెట్టెలు : డిజెఎన్/ పెట్టె/జంపర్ పెట్టెలు : డిజెఎన్/ పెట్టె/జంపర్ పెట్టెలు యందు శ్రమ పర్చిన 15.95 కిలోలు చేయు యాన్యుఎల్ పనులు. అంచనా విలువ: (రూ): 11174771/- ధరావత్తు: (రూ): 205900/-

క్రమ సం. 02 టెండర్ నెం: 2555
ఎస్ఎర్‌డీజెఎన్/ డిజెఎన్ : దక్షిణ పని వివరణ : గుంటూరు డివిజన్ : జంపర్-బెప్రిన్ & జంపర్, ఎన్‌ఎండీ పెట్టెలు డిజెఎన్/పెట్టె/జంపర్ పెట్టెలు యందు మెయిన్ టైప్ లిఫ్ట్ ఫ్రాంట్ డ్రాప్ లిమ్యుఎల్ పనులను టైప్ లిఫ్ట్ బిల్ వెర్షన్ చేయుట. అంచనా విలువ: (రూ): 7819443/- ధరావత్తు: (రూ): 156400/-

క్రమ సం. 03 టెండర్ నెం: 2556
ఎస్ఎర్‌డీజెఎన్/ డిజెఎన్ : ఎన్ పని వివరణ : ఎన్‌డిసిపి- ఎంపింగ్ పెట్టెలు : డిజెఎన్/పెట్టె/ జంపర్ పెట్టెలు యందు మెయిన్ టైప్ లిఫ్ట్ ఫ్రాంట్ డ్రాప్ లిమ్యుఎల్ పనులను టైప్ లిఫ్ట్ బిల్ వెర్షన్ చేయుట. అంచనా విలువ: (రూ): 8403531/- ధరావత్తు: (రూ): 168100/-

క్రమ సం. 04 టెండర్ నెం: 2557
ఎస్ఎర్‌డీజెఎన్/ డిజెఎన్ : ఎన్ పని వివరణ : గుంటూరు డివిజన్ : ఎన్‌డిసిపి-ఎంపింగ్ పెట్టెలు : డిజెఎన్/పెట్టె/జంపర్ పెట్టెలు యందు మెయిన్ టైప్ లిఫ్ట్ ఫ్రాంట్ డ్రాప్ లిమ్యుఎల్ పనులను టైప్ లిఫ్ట్ బిల్ వెర్షన్ చేయుట. అంచనా విలువ: (రూ): 8403531/- ధరావత్తు: (రూ): 168100/-

1. అన్‌లైన్ ద్వారా ఈ-బిడ్డు సమర్పించుటకు చివర తేదీ: 13.02.2023 గం. 15.30 ల వరకు. పూర్తి వివరములు కొరకు మరి మా వెబ్సైట్ www.ireps.gov.in నందుగలదు.
2. పైచిన తదుపరి సమాచారం/వివరణలు మా ఈ వెబ్సైట్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

దీప్తిజనరల్ ట్రైన్స్ మేనేజర్ (పనులు), గుంటూరు

డి.పోటీస్ నెం. సి/ఇ.221/ఇంజినీరింగ్/ డబ్ల్యు/356/22-23/11, తేదీ. 18.01.2023

దిగువ పేర్కొనిన పనుల కొరకు దిగువ తెలిపిన వివరాల కొరకు లభ్యతపై గల కాంట్రాక్టర్ల నుండి ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాయి.

క్రమ సం. 01 టెండరు నెం. & తేదీ. : సి/ఇ.221/ఇంజినీరింగ్/డబ్ల్యు/అకు/356, తేదీ. 18.01.2023
పని వివరణ : ఎల్క్ట్రికల్ లోకోషెడ్, లాలాగూడ, సికింద్రాబాద్ వద్ద మొత్తం 550 టన్నుల సామర్థ సామర్థ్యపు ఎలక్ట్రికల్ ఓవర్ హెడ్ క్రేన్‌ను 20 కిలోల పాలెత్తి ఎంచుకోవడానికి సరిపోగా చేయుట మరియు రాతిని బట్ట ఐపి ఎలక్ట్రికల్ లోకోషెడ్‌లో పంపుపు, టెండరు విలువ: (రూ): 1844039.73 ధరావత్తు (రూ): 36,900
టెండరు ఫారం వెల : రద్దు పూర్తి చేయుట కాలము: 24 నెలలు మూసివేయబడు మరియు తెరచు తేదీ మరియు సమయం : 15.02.2023 గం. 15.00ల మరియు 15.02.2023 గం. 15.15ల.

ఆన్‌లైన్ కాలపరిమితి : టెండరు తెరచు తేదీ నుండి 63 రోజులు.
టెండరు డాక్యుమెంట్ సమర్పించుట : www.ireps.gov.in నందు గల వెబ్‌సైట్ వెబ్సైట్ ద్వారా.
టెండరు ప్రచురణలు/ఇతర వివరములు టెండరు డాక్యుమెంట్లు యందు లభ్యంగు మరియు మా వెబ్సైట్ వెబ్‌సైట్ www.ireps.gov.in నందు లభ్య.

: ఎస్ఎండీ, డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, జూబ్లీహిల్స్, లాలాగూడ

A0100

నిరవధిక వాయిదాలు/ఇతరాలు/ సమాచారము మరియు టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్‌లోనే కొరకు వెబ్సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in నందు సందర్శించండి.

నగరంలో 22, 23 తేదీల్లో చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన

విజయనగరం: జిల్లాలో చిరుధాన్యాల సాగును విస్తృతం చేసే లక్ష్యంతో జనవరి 22, 23 తేదీల్లో నగరంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో చిరుధాన్యాలు, చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి వెల్లడించారు. వ్యవసాయశాఖ 2022-23 ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో చిరుధాన్యాల్లో గల పోషక విలువలు, వాటి ప్రాధాన్యతను తెలియజేయడం ద్వారా వీటి సాగును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కొర్రలు, జోవార్, భాజర, రాగి, సామలు, ఊదలు, అరికెలు వంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా పోషకవిలువలు పెరిగి ఆరోగ్యకర జీవనానికి దోహదం చేస్తుందనే ఉద్దేశ్యంతో భారత ఆహారభద్రత మంత్రిత్వశాఖ జిల్లాలో చిరుధాన్యాలపై అవగాహన కలిగించేలా ప్రదర్శనలు నిర్వహించాలని సూచించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. చిరుధాన్యాలపై అవగాహన కోసం ఈనెల 20న నగరంలో 23 రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రదర్శనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ రెండు రోజుల ప్రదర్శన విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు రెండురోజుల ప్రదర్శనను సందర్శించి చిరుధాన్యాలపై అవగాహన ఏర్పరచుకోవడం ద్వారా ఆరోగ్యకర ఆహారం గురించి తెలుసుకోవాలని కోరారు.

ఆ మాజీ కేంద్ర మంత్రి టీడీపీ వైపు చూస్తున్నారా?



అంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన సామాజికవర్గాల్లో ఒకటిగా కళింగ కులస్థులు ఉన్నారు. ప్రస్తుతం అధికార వైఎస్సార్సీపీలో ఉన్న ఈ సామాజికవర్గం నేత కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి టీడీపీ వైపు చూస్తున్నారా అంటే అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. 2009 పార్లమెంటు ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి తొలిసారి కాంగ్రెస్ ఎంపీగా గెలిచి కిల్లి కృపారాణి సంచలనం సృష్టించారు. అదే స్పీడ్ తో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ కేబినెట్ లో సహాయ మంత్రిగానూ పదవిని ఒడిసిపట్టారు.

2004లో టీడీపీ దివంగత నేత ఎర్రం నాయుడుపై కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు.. కిల్లి కృపారాణి. 2009లో అదే ఎర్రం నాయుడుని ఓడించారు. అయితే 2014 ఎన్నికల్లో మాత్రం ఎర్రం నాయుడు కుమారుడు రామ్మోహన్ నాయుడుపై ఓటమిపాలయ్యారు. అంతేకాకుండా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కిల్లి కృపారాణి మూడో స్థానంలో మాత్రమే నిలిచారు. రెండో స్థానంలో వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రెడ్డి శాంతి నిలిచారు.

ఇక 2019 ఎన్నికల్లో కిల్లి కృపారాణికి సీటు దక్కలేదు. వైఎస్సార్సీపీలో చేరినప్పటికీ ఆ పార్టీ తరఫున శ్రీకాకుళం పార్లమెంటు స్థానంలో కళింగ సామాజికవర్గానికి చెందిన దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేశారు. అయితే రామ్మోహన్ నాయుడు చేతిలో దువ్వాడ తక్కువ మెజారిటీ (6653)తో ఓడిపోయారు. మరోవైపు ఇటీవల కాలం వరకు శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలిగా ఉన్న కిల్లి కృపారాణి స్థానంలో మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ కు సీఎం జగన్ బాధ్యతలు అప్పగించారు.

అంతేకాకుండా గతంలో జగనన్న అమ్మ ఒడి నిధులను జమ చేయడానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. ఆ సందర్భంగా హెలిప్యాడ్ లోకి కిల్లి కృపారాణిని పోలీసులు అనుమతించలేదు. హెలిప్యాడ్ లో సీఎంకు స్వాగతం పలికేవారి లిస్టులో ఆమె పేరు లేదంటూ అడ్డుకున్నారు. దీంతో ఆమె ఆగ్రహంతో వెనుదిరిగారు. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆమెకు నచ్చచెప్పడానికి ప్రయత్నించినా ఆమె వినిపించుకోలేదు.

ఈ నేపథ్యంలో ఆమె వైఎస్సార్సీపీకి రాజీనామా చేస్తారని టీడీపీలో చేరతారని వార్తలు వస్తున్నాయి. టీడీపీ తరఫున పాతపట్నం లేదా నరసన్నపేట నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తారని సమాచారం. లేదంటే ఆర్థికంగా బలంతరూలు కాబట్టి భవిష్యత్తులో టీడీపీ తరఫున రాజ్యసభ సీటునైనా దక్కించుకోవాలని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కిల్లి కృపారాణి ఏ నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

వేమన పద్యాలు అక్షర సత్యాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేమన పద్యాలు అక్షర సత్యాలుగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన యోగి వేమన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావికవరాలు వేమన పద్యాలను చెరువ చేయాలన్నారు. ఇటువంటి పద్యాలను చదవడం వలన చిన్నతనం నుంచి నైతిక విలువలను చిన్నారులలో పెంపొందించడానికి సాధ్యపడుతుందన్నారు. వేమన రాసిన పద్యాలను వివిధ భాషలలోనికి అనువదించడం జరిగిందన్నారు. విలువలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే వక్తిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిలుస్తున్నారన్నారు. వేమన చెప్పిన పద్యాలు నేటి సమాజానికి స్ఫేతం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్న విధానాన్ని పద్యరూపంలో వివరించారు. సరళమైన భాషతో, ఎంతో ప్రభావంవంతమైన సందేశాన్ని వేమన తన పద్యాలలో అందించారన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, బిసిడిఈ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.ఎ.డి పాల్, ఎఫ్ఇ వనజారాణి, బి.వి రమణా రెడ్డి, ఎం.రాంబాబు, ఉద్యోగులు, విద్యార్థులు, పలువురు విదేశీ విద్యార్థులు పాల్గొన్నారు.

12 వ వార్డు లో ఘనంగా యోగివేమన జయంతి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డు లో ఘనంగా శ్రీ యోగి వేమన జయంతిని 12వ వార్డు వైసిపి వార్డు అధ్యక్షులు కన్నే టి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కన్నే టి సుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి స్థానిక నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గొప్పతనం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆరిలోవ సీఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక నాయకులు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సి.ఐ. సోమశేఖర్ ను విశాఖపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి రాజుబాబు , తూర్పు నియోజకవర్గం ఎస్సి సెల్ వైసిపి ఇంఛార్జి గూడపాటి విక్టర్ , వైసిపి జిల్లా పార్టీ సీనియర్ నాయకులు సత్యాల వెంకట్ , రాష్ట్ర ఎస్సీ నాయకులు పారిపల్లి రామరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఏయూ టిడిఆర్ హబ్ పోర్టల్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంధ్రవిశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లేనరీ హబ్ పోర్టల్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం ప్రారంభించారు. తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోర్టల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఇప్పటికే ప్రవేశాలు పొందిన పరిశోధకులు, రీసెర్చ్‌గైడ్‌లు శనివారంలోగా తమ వివరాలు సమగ్రంగా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని డీన్ జేమ్స్ స్టీఫెన్ సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోర్టల్‌లో ట్రాన్స్ డిసిప్లేనరీ హబ్‌లో ప్రవేశం పొందిన పరిశోధకులు, రీసెర్చ్ గైడ్‌గా నమోదయినవారి వివరాలు సమగ్రంగా నమోదు చేయడం సాధ్యపడుతుంది. అదే సమయంలో రీసెర్చ్‌గైడ్‌తో పరిశోధకులు ఎక్కడనుంచయినా తమ పరిశోధనకు సంబంధించిన ప్రగతిని చర్చించడం, వివరించడం సాధ్యపడుతుంది. ఏయూ టిడిఆర్ హబ్‌లో ప్రవేశం పొందిన సమయం నుంచి వైవా పూర్తయ్యే వరకు పరిశోధకులకు మార్గదర్శంగా, దిశానిర్దేశం చేసే విధంగా దీనిని తీర్చిదిద్దారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ టిడిఆర్ డీన్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

వేమన పద్యాలు ఆధునిక పరిశోధనలకు ఆధారం

విజయనగరం: సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు ఎన్నో ఆధునిక పరిశోధనలకు ఆధారం కావటం శ్లాఘనీయమని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. ఆటవెలది చందంలోనే పద్యాలను రచించి లౌకైన భావాన్ని కూడా సరళమైన భాషలో.. చక్కటి ఉదాహరణలతో హృదయానికి అత్తుకునేలా వేమన తన భావాన్ని ప్రజలకు చెప్పారని కీర్తించారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో యోగి వేమన జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ ఇతర అధికారులు ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేమన విగ్రహారాధనకు, కులాలకు, మతాలకు అతీతమని అయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన పద్యాలతో జీవిత సత్యాలను ప్రజలకు తెలియజేశారని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని కీర్తించారు. ఆయన రచించిన ఎన్నో పద్యాలు నేటి ఆధునిక యుగంలో చేపడుతున్న పరిశోధనలకు ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని రకాల సమాజ పరిస్థితులకు అద్దం పట్టేలా వేమన పద్య రచనలు సాగాయని, ఇలాంటి కవి ఉండటం తెలుగు ప్రజలకు గౌరవప్రదమని కొనియాడారు. నేటి తరం పిల్లలకు వేమన పద్యాలను తప్పకుండా నేర్పించాలని పాఠశాలలకు దీనిపై మార్గదర్శకాలు జారీ చేయాలని డీఈవోకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వేమన పద్యాలను పఠించి ఆహుతులను అలరించారు.

విజేతలకు బహుమతులు

వేమన జయంతిని పురస్కరించుకొని విద్యాశాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్య పఠన పోటీల్లో సీనియర్స్ విభాగంలో గంట్యాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వి. నవ్యశ్రీ ప్రథమ స్థానం, విజయనగరంలోని జీవంఆర్ ఎస్.కె.టి. హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న జి. ప్రసాదు ద్వితీయ స్థానం, తెంకాడ నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 9వ చదువుతున్న కె.వి.ఎం. చైతన్య తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే జూనియర్స్ విభాగంలో కొత్తవలస మండలం చినరేవుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న సీహెచ్. చరణ్య, కె. హిందు కుమార్ ప్రథమ, ద్వితీయ స్థానాలో, తెంకాడ నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఆర్. జోహాన్ అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జ్ఞాపికలు, ధృవపత్రాలు అందజేశారు.

వేడుకల్లో కలెక్టరేట్ పాటు రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ పాలిటిక్స్ లోకి మహిళా ముఖ్యమంత్రి... ?

ఏపీ రాజకీయాలు ముఖ్యమంత్రి పదవి చుట్టూనే తిరుగుతున్నాయి. అందరూ సీఎం అనే అంటున్నారు. సినిమా నటుల నుంచి ఆ మాత్రం క్రేజ్ ఉన్న పొలిటీషియన్లు దాకా అందరూ కాబోయే సీఎం అని తగిలించేసుకుంటున్నారు. ఇక ఏపీలో జనసేనతో కలసి వెళ్తే తమకు రాజకీయంగా కలసి వస్తుందని థర్డ్ ఫోర్స్ గా నిలబడవచ్చు అని బీజేపీ నిన్నటి దాకా లెక్కలేసుకుంది.

కానీ పవన్ కళ్యాణ్ వెళ్ళి తెలుగుదేశంతో పొత్తు పెట్టుకునే విధంగా సంకేతాలు పంపిస్తున్నారు. దాంతో బీజేపీ కేంద్ర పెద్దలు సైతం ఆలోచనలలో పడిపోతున్నారు. తమ అజెండా తాము బయటకు తీస్తున్నారు. ఏపీలో ఎంతసేపూ జగన్ చంద్రబాబు పవన్ మాత్రమే ముఖ్యమంత్రి అభ్యర్థులా అంటూ బీజేపీ తన ముఖ్యమంత్రి అభ్యర్థిని బయటకు తీస్తోంది. ఆమె ఎవరో కాదు నందమూరి వారసురాలు దగ్గుబాటి పురందేశ్వరి.

ఆమెను ముందు పెట్టి ఏపీలో రాజకీయ పందెం కాయాలని బీజేపీ భావిస్తోంది. దగ్గుబాటి పురంధేశ్వరి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. చైతన్యవంతమైన మహిళా నాయకురాలిగా ఉంటున్నారు. దాంతో ఇంతకాలం ఆమె సేవలను జాతీయ రాజకీయాల్లో ఉపయోగించుకోవాలని చూసిన బీజేపీ ఇపుడు ఆమెను ఫస్ట్ టైం ఏపీ అసెంబ్లీ బరిలో దింపాలనుకుంటోందిట.

అంటే ఆమె ఎంపీగా కాకుండా ఎమ్మెల్యేగానే పోటీ చేస్తారు అని అంటున్నారు. ఒంగోలు అసెంబ్లీ సీటు నుంచి పురందేశ్వరిని పోటీ చేయించడం ద్వారా బీజేపీ ఏపీలో ప్రజలకు గట్టి సంకేతాలను పంపాలను చూస్తోంది అని అంటున్నారు. సామాజికవర్గం పరంగానే కాకుండా ఎన్టీయార్ తనయగా రాజకీయాల్లో రెండు దశాబ్దాల పాటు అనుభవం కలిగిన నేతగా పురందేశ్వరి ఉన్నారు.

దాంతో ఆమె అసెంబ్లీకి పోటీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని బీజేపీ పెద్దలు ఊహిస్తున్నారు. ఇదిలా ఉంటే బీజేపీ రోడ్ మ్యాప్ లో భాగంగానే ఇదంతా అని అంటున్నారు. నందమూరి ఫ్యామిలీ నుంచే పోటీ తెస్తే తమకు తెలుగుదేశం ఓట్ల నుంచి ఎంతో కొంత ఇటు వైపు నకు మళ్ళి రాజకీయ లాభం కలుగుతుందని బీజేపీ ఊహిస్తోంది.

నిజానికి బీజేపీ జనసేన కూటమి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ పేరుని ప్రకటించాలని అనుకున్నారు. కానీ పవన్ బీజేపీతో కలసి ఉంటారా లేదా అంటే డౌట్లు కమలం పార్టీ నుంచే వస్తున్నాయి. దాంతో తమ సొంత అజెండాను అమలు చేయాల్సిన సమయం వచ్చినని భావించే బిగ్ షాట్స్ ని ఎంపీ కోసం కాదు ఎమ్మెల్యే ఎన్నికలకే అంటూ కొత్త నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు.

రానున్న రోజుల్లో పురందేశ్వరిని ఏపీ బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ముందుకు సాగుతారని అంటున్నారు. అలాగే ఏపీలో బలమైన నియోజకవర్గాలను ముందే ఎంపిక చేసుకుని అభ్యర్థులను ముందుగానే ప్రకటిచడాం ద్వారా ముందస్తు ఎన్నికలు వచ్చినా తట్టుకునేలా బీజేపీ ప్లాన్ చేస్తోంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

వేమన సామాజిక చైతన్యానికి స్ఫూర్తి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వేమన సామాజిక చైతన్యానికి స్ఫూర్తి అని, వారి పద్యాలు సమాజంలో చైతన్యం తీసుకువచ్చాయని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో యోగి వేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేమన పద్యాలు లోక నీతులని, సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణమని తెలిపారు. వేమన స్పృశించిన అంశం లేదని, సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల్లోంచి చూసి వాటి వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించారని తెలిపారు. సామాజిక, కుటుంబ వ్యవస్థలలోని లోటుపాట్లు, సామాజిక ఆస్థవ్యస్థత, సామాజిక జీవనంలోని ప్రతి అంశం మీద వేమన పద్యాలు చెప్పారని వారు చెప్పిన పద్యాలలోని సారాన్ని గ్రహించి సామాజిక మార్పులు తీసుకురావాలన్నారు. ఆంగ్ల, ఐరోపా భాషలన్నింటలోకి, అన్ని ద్రావిడ భాషలలోకి వేమన పద్యాలు అనువదింపబడ్డాయని, వేమనకు లభించిన ఈ గౌరవం మరే తెలుగు కవికి లభించలేదన్నారు. ఐక్య రాజ్య సమితి - యునెస్కో విభాగం వారు మేటి ప్రపంచ భాషా కవుల్లో ఒకరిగా వేమనను ఎన్నుకొని ఆ రచనలను పలు భాషలలోకి అనువదింపజేయటం వారి గొప్పదనానికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్,రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పరిపాలనాధికారి ఆర్.ఉమామహేశ్వరరావు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

ఓపీఎస్ విధానంతో ఆర్థిక భారం తప్పదంటున్న ఆర్బీఐ..!

పాత పింఛను విధానం (ఓపీఎస్) విధానంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. గతంలో అమలు చేసిన ఓపీఎస్ విధానాన్ని కొన్ని రాష్ట్రాలు తిరిగి అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవలే హిమాచల్ ప్రదేశ్ ఆ రాష్ట్రంలో ఉద్యోగులకు ఓపీఎస్ విధానం అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

ఈ నేపథ్యంలో ఆర్బీఐ ఓపీఎస్ విధానంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఓపీఎస్ విధానాన్ని తిరిగి అమలు చేసినట్లయితే ఆ రాష్ట్రాలు భవిష్యత్తులో తీవ్ర ఆర్థిక మాయడం తప్పదని హెచ్చరించింది. దీని వల్ల ఆయా రాష్ట్రాల రాబడుల వ్యయాల మధ్య సమతౌల్యం దెబ్బతిని ఆర్థిక వ్యవస్థలు ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది.

'రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు 2022-23 బడ్జెట్ పరిశీలన' పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవలే హిమాచల్ప్రదేశ్ ప్రభుత్వం పాత పింఛన్ విధానానికి ఆమోదం తెలిపింది. అధికార కాంగ్రెస్ ఎన్నికల హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. తొలి కేబినెట్ సమావేశంలోనే ఓపీఎస్ ను తిరిగి ప్రారంభించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే విషయంలో తాము విస్పష్టంగా అధ్యయనం చేసినట్లు హిమచల్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ఆర్థిక విభాగాలకు చెందిన అధికారులు పాత పింఛన్ తిరిగి అమలు చేసే విషయంలో కొన్ని మినహాయింపులు అమలు చేయాలని సూచించామని అయితే ఆ సమస్య పరిష్కారమైందని పేర్కొన్నారు.

ప్రస్తుతం కొత్త పెన్షన్ స్కీమ్ (ఎన్పీఎస్)లో ఉన్న ఉద్యోగులందరికీ ఓపీఎస్ వర్తించనుంది. ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి విధివిధానాలు ప్రకటించనున్నారు. హిమచల్ మాదిరిగానే రాజస్థాన్.. చత్తీస్ ఘడ్.. ఝార?ండ్ రాష్ట్రాలు సైతం తమ రాష్ట్రంలోని ఉద్యోగులకు ఓపీఎస్ ను ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాయి.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి.. పింఛను నిధి నియంత్రణ అభివృద్ధి సంస్థ (పీఎఫ్ఆర్డీఎ)కు ఇప్పటికే తెలియజేశాయి. పంజాబ్ లోనూ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం సైతం ఓపీఎస్ కు సంబంధించి గత ఏడాది నవంబర్లో ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఏది ఏమైనా ఓపీఎస్ విధానంపై ఆర్బీఐ హెచ్చరికల నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థ స్థితిగతులపై విభిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి.

జివిఎంసి ఉన్నతాధికారులతో కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర సుందరీకరణతో పాటు, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు జివిఎంసి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు పక్కగా నిర్వహించాలని, పారిశుధ్యానికి కావలసిన పరికరాలు అవసరం ఉండి కొనవలసినట్లయితే వెంటనే అమోదం కొరకు ఫైల్స్ పంపించాలని, ప్రధాన కాలువలలోని అడ్డంకులను తొలగించాలని, ఖాళీ స్థలంలోను, రోడ్డు మార్జిన్లలో, చెత్త పడే ప్రదేశాలలో అవసరాన్ని బట్టి డస్ట్ బిన్లు ఏర్పాటుచేయాలని, రోడ్లు, కాలువలలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించి వారిలో చైతన్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. నగరంలో పందులు నిర్మూలనకు కృషిచేస్తూ నగరంలో పందులు లేకుండా చూడాలని సిటీ వెటర్నరీ డాక్టర్ ఎన్ కిషోర్ ను ఆదేశించారు. ప్రధాన కాలువలు, భూగర్భ డ్రైనేజిలు పొంగకుండా దిగివ స్థాయి సిబ్బందిచే ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చూడాలని పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎస్ రవి ని ఆదేశించారు. రోడ్లు, ఫుట్ పాత్ ల పై దృష్టి సారించి వాటి మరమ్మత్తులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్లను ఆదేశించారు. జోనల్ కమిషనర్లు అందరూ నర్వే లైన్లలో తిరుగుతూ ఉండాలని, ప్లాస్టిక్ బ్యానర్లపై దుకాణదారులకు, నగర ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, వివిధ సంఘాలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ బ్యానర్లు వాడకుండా చూడాలన్నారు. "కంప్లైంట్ మ్యానేజ్" సిస్టం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం వున్న టాస్క్ ఫోర్స్ ఇచ్చే ఫిర్యాదులకు వెనువెంటనే పరిష్కరించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. నిర్మాణాలలో వున్నా ప్రతీ భవనానికి ప్లాను వుండేలా చూడాలని, గెడ్డలు, కాలువలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు జరగకుండా చూడాలని, ఎవరైనా నిర్మాణాలు చేపడితే వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. నగర సుందరీకరణకు ప్రాధాన్యతను ఇస్తూ, పార్కులలోను, రోడ్డు మార్జిన్లలోను, సెంట్రల్ మీడియన్లలో మొక్కలను ట్రిమ్మింగ్ చేసి అందంగా ఉంచాలని, మొక్కలు ఎండి పోకుండా ఎప్పటికప్పుడు నీరు పోయిస్తూ ఉండాలని డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావును ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి. సన్యాసి రావు, జెడి(అమృత్) విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎల్లి శాస్త్రి, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, సెక్రటరి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా అధికారిగా మల్లిఖార్జున రెడ్డి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా రవాణా అధికారిగా సి. మల్లిఖార్జున రెడ్డి బుధ వారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా నుండి పార్వతీపురం మన్యం జిల్లాకు వచ్చారు. మల్లిఖార్జున రెడ్డి గతంలో నెల్లూరు, రాయలసీమ, పశ్చిమ గోదావరి తదితర జిల్లాలలో వివిధ హోదాలలో పని చేశారు. జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు చేపట్టిన సి. మల్లిఖార్జున రెడ్డిని ఇన్ ఛార్జ్ జిల్లా రవాణా అధికారిగా పని చేసిన ఎం. శశి కుమార్, కార్యాలయ పరిపాలన అధికారి సీతా రాం, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము

ఆద్యాది శ్రీ మహాలక్ష్మీదేవాలయము

ఆనందవనం, భీమునిపట్నం

మహాకుంభాభిషేకము

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి ఉత్తర ప్రోష్ఠపదా నక్షత్ర మీన లగ్న శుభ నవాంశము నందు అనగా తేది 26.01.2023 ఉ. గం. 9.50 ని.ల నుండి 10.18 ని.ల వరకు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దివ్యకరకమలములచే సర్వజగత్సాక్షి శ్రీ మహాగణపతికి మరియు ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి

మహాకుంభాభిషేక మహోత్సవము

జరిపించుటకు కంచికామకోటి పీఠాధిపతులచే సుముహూర్తము నిర్ధారింపబడి అనుగ్రహించబడినది. ఆనంతరము స్వామి వారి అనుగ్రహ భాషణము కలదు. కావున తామెల్లరూ పై కార్యక్రమమునకు విచ్చేసి, దర్శించి, పరివార దేవతాయుక్తమైన ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

కార్యనిర్వాహక వర్గము

మహాలక్ష్మి టెంపుల్ అండ్ చారిటబుల్ ట్రస్టు

ఆనందవనం, భీమునిపట్నం

ఏపీలో సచివాలయ ఉద్యోగుల బదిలీలు ? నాలుగు కేటగిరీల నుంచి వినతులు..!

ఏపీలో వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇందులో లక్షా 67 వేల మంది ఉద్యోగులు వివిధ కార్యదర్శుల రూపంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరికి రెండేళ్ల తర్వాత ప్రొబేషన్ కూడా ఖరారు చేసింది. అయితే ఇప్పుడు మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో బదిలీల వ్యవహారం తెరపైకి వస్తోంది. దీంతో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కీలకంగా మారబోతోంది.

సచివాలయ బదిలీలు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు మూడేళ్లగా బదిలీలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ ప్రతినిధులు ఇవాల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ వాలంటీర్, వార్డు వాలంటీర్, విలేజ్ సెక్రటేరియట్, వార్డు సెక్రటేరియట్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ను కలిసిన ప్రతినిధులు.. సచివాలయాల్లో వెంటనే బదిలీలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా నాలుగు కేటగిరీల ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా తక్షణమే సాధారణ బదిలీల అవకాశం కల్పించాలని కోరారు.

బదిలీలు వీరికే.. సచివాలయ ఉద్యోగాల నోటిఫికేషన్ సమయంలో నాన్ లోకల్ జిల్లాలలో ఎక్కువ ఉద్యోగాలు నోటిఫై చేయడం వలన అక్కడ పరీక్ష రాసి ఉద్యోగం పొందిన ఉద్యోగస్తులు ప్రతిరోజూ వందల కిలోమీటర్లు దూరం ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు వారికి వెంటనే బదిలీల అవకాశం కల్పించాలని ఉద్యోగులు కోరారు. అలాగే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగస్తులకు వెంటనే బదిలీల అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు భర్త, భార్య వేరు వేరు జిల్లాలో ఉద్యోగాలు చేస్తుర్రే వారు తల్లిదండ్రులకు పిల్లలకు దూరంగా ఉంటూ మూడేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నారని, వారిని కూడా కరుణించాలన్నారు.

కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందిన వారి కోసం, మానసిక, శారీరిక అంగవైకల్యంతో బాధపడుతున్నటువంటి పిల్లల తల్లితండ్రులకు కూడా బదిలీలు అవసరమని తెలిపారు.

ఈ కేటగిరీలతో పాటు మొత్తం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరికీ సాధారణ బదిలీల అవకాశం కల్పించాలని ఉద్యోగ ప్రతినిధులు ఇవాళ కోరారు. దీనిపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్.. ఈ విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి, పరిమ్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో సాధారణ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు, సెలవులు, జీతభత్యాలు, అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం.. ఇప్పుడు వీరి బదిలీలపైనా త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరో అరునెలలు ఆగితే ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశించే అవకాశముంది. కాబట్టి త్వరలో బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జనవరి 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాలో జనవరి 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల వినియోగాన్ని నిషేధించాలని సంబంధిత విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. పర్యావరణ హానికర ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం గురించి అనుసరించాల్సిన విధానాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం తన ఛాంబర్లో జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పలు సూచనలు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.75, 522లలో పేర్కొన్న నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, అమలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి జనవరి 26 నుంచి జిల్లాలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల స్థానంలో పర్యావరణ హితమైన క్లాత్ బ్యానర్లను వినియోగించుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేసినా, విక్రయించినా జరిమానాలు విధించాలని చెప్పారు. మొదటి తప్పుగా రూ.50 వేలు, రెండో సారి తప్పు చేస్తే రూ.లక్ష జరిమానాతో పాటు సంబంధిత పరిశ్రమ లేదా షాపును సీజ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శుభకార్యాలు, పబ్లిక్ మీటింగ్‌లు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ బ్యానర్లను ప్రదర్శించరాదని, తయారు చేయరాదని, ఇతర ప్రాంతాలకు తరలించరాదని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో మరింత పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.

వాయు కాలుష్యం లేకుండా ప్రమాణాలు పాటించాలి

జిల్లాలోని పట్టణాల పరిధిలో గాలి నాణ్యతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ, మున్సిపల్ విభాగ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం జరిగిన సమావేశంలో వాయు కాలుష్యం లేకుండా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రూపొందించిన విధివిధానాలను తప్పకుండా పాటించాలని పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా గాలి నాణ్యతను పరిశీలించాలని, వాయు కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ఆరోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

సమావేశంలో కాలుష్య నియంత్రణ విభాగం ఈఈ సుదర్శన్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ పాపారావు, మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఆర్టీవో ఆదినారాయణ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, ప్లాస్టిక్ తయారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో ఉల్లిపాయ.. కొనకుండానే కన్నీళ్లు

మనిషి బతకటానికి అత్యంత అవసరమైనది ఆహారం. అందులోనూ ఉల్లిపాయ లేకుండా వంటలు చేసుకోవటం అసాధ్యం. ఇప్పటి వరకు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాల్లో ఆహార ద్రవ్యోల్బణం భారీగా పెరిగిందని మనందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఈ దేశాల సరసన మరో దేశం కూడా చేరింది. అక్కడి ప్రజలకు ఉల్లి రేట్లు వింటేనే కన్నీళ్లు వస్తున్నాయి. ఉల్లి ధర దాదాపు కిలో జిడిపప్పు రేటుకు చేరుకోవటంతో అసలు తినేదెలా అంటూ సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.

చికెన్ రేటుకంటే.. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్నది ఫిలిప్పీన్స్ దేశంలో దిగజారిన పరిస్థితుల గురించే. ప్రస్తుతం అక్కడ శ్రీలంక, పాకిస్థాన్ లో ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ కిలో చికెన్ రేటు దాదాపు రూ.300 వద్ద ఉంటే.. ఉల్లిపాయల రేట్లు మాత్రం దీనికి మూడు రెట్లు అధికంగా రూ.900కు చేరుకుంది. అసలు ఉల్లి రేటు వినగానే అక్కడి ప్రజలు కంటతడి పెట్టుకునే పరిస్థితి వచ్చింది.

తాజా నివేదిక.. బీబీసీ ఇచ్చిన తాజా నివేదిక ప్రకారం.. ఫిలిప్పీన్స్‌లో కిలో ఉల్లిపాయ ధర ఈ వారం 11 డాలర్లుగా ఉంది. అంటే మన భారత కరెన్సీ లెక్కల ప్రకారం సుమారు కిలో ఉల్లి ధర రూ.900 అనమాట. అక్కడ కిలో చికెన్ ధర 4 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇతర మాంసపు ఉత్పత్తుల ధరలు సైతం అధికంగా ఉన్నాయని వెల్లడైంది. అయితే ప్రస్తుతం భారత దేశంలో ఉల్లి ధర వివిధ క్వాలిటీల ప్రకారం రూ.20 నుంచి రూ.30 మధ్య ఉంది.

జీతం కంటే ఎక్కువ.. ఫిలిప్పీన్స్‌లో సగటు కార్మికుని ఒక రోజు వేతనం కంటే ఉల్లిపాయల రేటు అధికంగా ఉంది. వ్యాపారులు చైనా నుంచి బట్టల పేరుతో అక్రమంగా దిగుమతి చేసుకుంటున్న 3,10,000 డాలర్ల విలువైన ఉల్లిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడి వ్యవసాయ శాఖ విడుదల చేసిన ఉల్లి ఉత్పత్తి అంచనా ఫలితంగా ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు తీవ్ర తుఫాను కారణంగా పంట భారీగా నష్టపోయిందని తెలుస్తోంది.

కూలిన ప్రభుత్వాలు.. ఉల్లి సాధారణమైనది కాదు. 1998లో ఢిల్లీలోని ప్రభుత్వాన్ని కూల్చటానికి పెరిగిన ఉల్లి ధర ప్రధాన కారణంగా నిలిచింది. అప్పట్లో ఉల్లి ధర రూ.60కి చేరుకోవటంతో బీజేపీ అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మను తొలగించి సుష్మాస్వరాజ్‌ని సీఎం చేసింది. 1980లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గెలవటానికి ఉల్లి సాయం చేసింది. అప్పట్లో అటల్ బిహారీ వాజ్ పేయిని సైతం ఉల్లి కుదిపేసింది.

జనాభా పెరుగుదలతో..అల్లల్లాడిపోయే రోజులు రాబోనున్నాయా!

న్యూఢిల్లీ: జనాభా పెరుగుదల దేశ అభివృద్ధిని కుంగదీసే అంశం. మామూలుగా జనాభా సంగతికొస్తే చైనా భారత్ కన్నా ఎక్కువ జనాభాను కలిగి ఉన్నదనేది ఒకప్పటి సత్యం. కానీ ఈమధ్య కాలంలో తేలిన జనాభా లెక్కల ప్రకారం చైనా జనాభాలో తగ్గుదల కనిపించిందని వరల్డ్ పాపులేషన్ రివ్యూలు అంటున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ ముందంజలో ఉంది. ఇప్పటికే జనాభాలో పొరుగు దేశాన్ని దాటేసిన భారత్ ఇది కుంగుబాటుకు దారితీస్తుందని, అభివృద్ధి పరంగా వెనుకంజేసిని అంటున్నాయి పై లెక్కలు.

అసలు జనాభా పెరిగితే..

ముంబాయి, ఢిల్లీ, కోల్‌కత్తా బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణే, కాన్పూర్, సూరత్ ఇలా అన్ని ప్రధాన పట్టణాలలోనూ దేశ జనాభా గత వందేళ్లలోనూ బదురెట్టు పెరిగింది. 2022 డిసెంబర్ నాటికి భారత్ జనాభా ఎంతంటే.. 141.7 కోట్లకు చేరిందని డబ్ల్యూపీఆర్ అంచనా.

అధిక జనాభాతో మానవ వనరులు కొరత..

పెరుగుతున్న దేశ జనాభా ముందు ఎదురుకాబోతున్న పెద్ద సవాల్ వనరుల కొరత. ఆర్థికాభివృద్ధి కేవలం భౌతికమైన సహజ వనరులపైనే కాకుండా మానవ వనరుల మీద కూడా ఆధారపడుతుంది. దేశంలోని జనాభా, విద్యాప్రమాణాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు, అదాయ పంపిణీ మొదలైనవి మానవ వనరుల కిందకే వస్తాయి. తక్కువ భూభాగం కలిగి ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధి సాధించలేవు. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడం కూడా సమస్యే. ఈ కారణంగా దేశాలు వెనకబాటుకు లోనవుతాయి.

1. నిరుద్యోగం

జనాభా పెరుగుదలకు ఉద్యోగ అవకాశాలు చూపిచడం కష్టమవుతుంది. జనాభా పెరుగుతుంటే ఉద్యోగం లేనప్పుడు పేదరికం తప్పనిసరి పరిస్థితి అవుతుంది. ఒక ఉద్యోగానికి వేలల్లో దరఖాస్తుదారులుండటం.

2. ఆహార కొరత

జనాభా పెరుగుతున్న కొద్దీ ఆహారం కూడా పెరగాలి. కానీ, జనాభాతో పాటూ భూమి పెరగదు. కాబట్టి చాలినంత పంట పండదు. అందరూ సర్దుకుని తినాల్సిన పరిస్థితి వస్తుంది.

3. సాగు చేసే భూమి తగ్గుతుంది.

జనాభా పెరిగే కొద్దీ సాగు భూమి కొరత ఏర్పడుతుంది. సాగుభూమి తగ్గిపోతున్న కొద్దీ ఆహార కొరత ఏర్పడుతుంది. మోడర్న్ టెక్నాలజీ వలన వ్యవసాయంలో కూడా మెషీన్స్ వచ్చేయడంతో పని పెరిగే వీలుండదు.

4. తగ్గుతున్న పెట్టుబడి

జనాభా పెరిగితే సంపదన మీద ఆధారపడి బ్రతికేవారి సంఖ్య పెరుగుతుంది. దాంతో సంపాదించే వ్యక్తికి ఆ సంపదనను ఎక్కడా ఇన్వెస్ట్ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది.

5. మామూలు అవసరాలు..

అవసరమైన కనీస అవసరాలు ప్రజలకు అందే వీలు కూడా తగ్గుతుంది. స్కూళ్ళు, కాలేజీలు, ఆస్పత్రులు, అందుబాటులో ఉండవు.

6. వాతావరణం దెబ్బ తినే అవకాశం.

అధిక జనాభాతో నివాస భూమి తగ్గిపోయి కొండలు, అడవులు తరిగిపోయి నివాసాలుగా ఏర్పడతాయి. స్వచ్ఛమైన గాలి, నీరు అనేవి కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

జనాభా పెరుగుదలతో ముఖ్యంగా మంచినీటి కోసం అల్లల్లాడిపోయే రోజులు రాబోతాయా. అవుననే అంటున్నారు నిపుణులు, ఆహార కొరతతో పాటు నీటి కొరత కూడా మెండుగా ఉంటుందనేది దారి మాట. రాబోయే తరాలకు నీటి ఇక్కట్లు తప్పవా? నీటిని పొదుపుగా వాడాలని నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. దీనిలో భాగంగానే మరో సమస్య తలెత్తే అవకాశం ఉంది. అదే ఆహారం. ఆహారం సంవృద్ధిగా ఉంటేనే మనిషి జీవనం సరిగా సాగుతుంది. కుటుంబ నియంత్రణ విధానం పాటించినప్పటికీ జనాభా పెరుగుదల ఆగకపోవడం, చైనాను కూడా అధిగమించి భారత్ ముందు స్థానంలో ఉండటం అనేది రాబోవు రోజుల్లో జనాభా తీవ్ర పరిణామాలను ఎదుర్కొనే విధంగా చేస్తుందేది మాత్రం సత్యం.

అర్థగణాంక ,ప్రణాళిక విభాగం డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న అర్థ గణాంక ,ప్రణాళిక విభాగంలో రాష్ట్ర అర్థగణాంక ,ప్రణాళిక శాఖ ఆర్టినేట్ అసోసియేషన్ కు అర్థ గణాంక ప్రణాళిక సంబంధించిన డైరీని క్యాలెండర్ ను జిల్లా అర్థగణాంక జిల్లా అధికారి జి రామారావు గురువారంఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రణాళిక విభాగ నవార్థినేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి వైకుంఠ రావు, సహాయ సంచాలకులు కే చంద్రశేఖర్, డిప్యూటీ గణాంక అధికారి జి రాజేశ్వరరావు కార్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు జయంతి. (జనవరి 20)

ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు తెలుగు సినిమా కథానాయకుడు, రాజకీయ నాయకుడు. ఈయన జనవరి 20, 1940న జన్మించారు . 1970, 1980లలో 183 తెలుగు సినిమాలలో నటించారు . ఆ తరువాత రాజకీయాలలో ప్రవేశించారు . భారతీయ జనతా పార్టీ తరపున 12 వ లోకసభ ఎన్నికలలో కాకినాడ లోకసభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు . ఆ తరువాత 13 వ లోకసభకు కూడా నరసాపురం లోకసభ నియోజకవర్గం నుంచి ఎన్నికై అటల్ బిహారీ వాజపేయి మంత్రివర్గంలో స్థానం సంపాదించారు . మార్చి 2009లో భారతీయ జనతా పార్టీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు . తరువాత జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారు .

ప్రముఖ నటుడు ప్రభాస్ కృష్ణంరాజు తమ్ముడు ఉప్పలపాటి సూర్యనారాయణరాజు కుమారుడు. కృష్ణంరాజు పశ్చిమ గోదావరి జిల్లా లోని మొగల్తూరు లో జన్మించారు . తెలుగునాట క్షత్రియ రాజుల వంశస్థులు విజయనగర సామ్రాజ్యము వారసులు కృష్ణంరాజు. కృష్ణంరాజుకు జీవితభాగస్వామి శ్యామలా దేవి వీరికి ప్రసీదీ, ప్రకీర్తి, ప్రదీప్తి ముగ్గురు కుమార్తెలు.

కృష్ణంరాజు మొదట కాంగ్రెస్ పార్టీలో 1991లో చేరారు. అదే సంవత్సరం నర్సాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూపతిరాజు విజయకుమార్ రాజు చేతిలో ఓడిపోయారు . ఆ తర్వాత కొద్దికాలం రాజకీయాలకు దూరమై సినిమాలకు పరిమితమయ్యారు. 1998 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరి కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి విజయం సాధించి లోకసభలో అడుగుపెట్టారు . 1999 మధ్యంతర ఎన్నికలలో నర్సాపురం లోక్‌సభ నుండి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కనుమూరి బాపిరాజుపై గెలుపొంది కేంద్రంలో వాజపేయి నేతృత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం లో మంత్రిపదవిని నిర్వహించారు . 2004 లోక్‌సభ ఎన్నికలలో మళ్ళీ అదే స్థానం నుండి భారతీయ జనతా పార్టీ తరపున పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి జోగయ్య చేతిలో పరాజయం పొందారు . మార్చి 2009లో భారతీయ జనతా పార్టిని వీడి చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం దృష్ట్యా వీరు మరల బీజేపీ లో చేరారు. కొంతకాలం కాకినాడకు దూరంగా ఉన్న వీరు 11 సెప్టెంబర్ 2022 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

తిరుమలలో రథ సప్తమి

తిరుమల: తిరుమలలో రథసప్తమి కి టీడీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 28న తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినం జరగనుంది. రథసప్తమి నాడు ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. సూర్యజయంతిగా జరుపుకుకొనే ఈ పర్వదినం నాడు ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఏడు వాహనాల్లో స్వామి వారు దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు ఈ ఏడు వాహనాల ఊరేగింపు ఉంటుంది. దీనికి సంబంధించి అధికారులు సమయాలను వెల్లడించారు.

ఈ నెల 28న తిరుమలలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేకంగా కార్యక్రమాలను ఖరారు చేసారు. ఒకేరోజు ఏడు వాహనాలపై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) - సూర్యప్రభ వాహనం పైన స్వామి వారి ఊరేగింపు ఉంటుంది. ఆ తరువాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు - చిన్నశేష వాహనం పైన మాడ వీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహణకు నిర్ణయించారు. ఈ రెండు వాహనాల సేవలు తరువాత ఉదయం 11 నుంచి 12 గంటల వరకు - గరుడ వాహనం లో ఊరేగింపు ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 వరకు స్వామి వారి చక్రస్నానం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు - కల్పవృక్ష వాహనం పై మాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకు అయిదో వాహనంగా సర్వ భూపాల వాహనం పైన స్వామి వారి ఊరేగింపు నిర్వహించాలని నిర్ణయించారు. ఆరో వాహనంగా సర్వభూపాల వాహనం పైన సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు ఊరేగింపు ఉంటుంది. ఈ వాహనాల ద్వారానే భక్తులకు స్వామి వారి దర్శనం కలగనుంది. చివరగా రాత్రికి 8 గంటల నుంచి 9 గంటలకు స్వామి వారు చంద్రప్రభ వాహనంలో మాడ వీధుల్లో విహరిస్తారు. రథ సప్తమి పర్వదినం కారణంగా ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, అర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

శీతాకాలంలో ఈ పండ్లు తినాలి

శీతాకాలం మొదలైంది. ఈ కాలంలో జలుబు-దగ్గు, జ్వరం, గొంతునొప్పి వంటి సమస్యలు ఎక్కువగా బాధపెడుతూ ఉంటాయి. వింటర్లో ఇమ్యూనిటీ కూడా కొంత బలహీనపడుతుంది. గత కొన్ని రోజులుగా కరోనా వ్యాప్తి మళ్లీ పెరగడం ప్రారంభించింది. ఆటువంటి పరిస్థితుల్లో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో.. కొన్ని రకాల పండ్లు, కూరగాయలు మన డైట్లో తీసుకుంటే.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన ఆహారంలో విటమిన్ సీ పుష్కలంగా ఉండే పదార్థాలు తింటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

టమాటా.. టమాటాలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఓ నివేదిక ప్రకారం.. ఒక మీడియం సైజ్ పరిమాణంలో ఉన్న టమాటాలో రిఫరెన్స్ డైలీ ఇనటేక్లో 28% అందిస్తుంది. టమాటాలో పొటాషియం, విటమిన్లు బి, ఏ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో తరచుగా మన డైట్లో టమాటా చేర్చుకుంటే.. ఇమ్యూనిటీ స్ట్రాంగ్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఆరెంజ్.. ఆరెంజ్ విటమిన్ సీ స్టోర్ హౌస్. 100 గ్రాముల నారింజలో 53.2 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది, కొల్లాజెన్ను పెంచుతుంది. చర్మ ఆరోగ్యానికి కొల్లాజెన్ మేలు చేస్తుంది. ఈ కాలంలో మీ రోజూ ఆరెంజ్ తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది.

బ్రకోలీ.. ఒక 100 గ్రాముల బ్రోకలీలో 89.2 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉందని నిపుణులు వెల్లడించారు. ఉడికించిన బ్రకోలీలో.. రోజువారీ అవసరానికి కావలసిన 57% విటమిన్ సీ అందుతుంది. బ్రకోలీలో ఫైబర్, ప్రొటీన్, పొటాషియం వంట పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. ఈ కాలంలో మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి బ్రకోలీ సహాయపడుతుంది.

క్యాప్సికమ్.. క్యాప్సికమ్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ క్యాప్సికంలో.. మన రోజువారి అవసరాలకు కావలసిన 169% విటమిన్ సీ అందిస్తుంది. క్యాప్సికంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో అవయవాలు, రక్తనాళాలు, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అలాగే క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధకశక్తిని కూడా పెంచుకోవచ్చు.

కాలే.. ఇతర కూరగాయలతో పోలిస్తే కాలేలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల కాలేలో 120 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. దీనిలో విటమిన్ ఏ, కె కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

స్ట్రాబెర్రీ.. ఈ రుచికరమైన పండులో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలోని పోషకాలు.. క్యాన్సర్, డయాబెటిస్, స్ట్రోక్, గుండె జబ్బుల వంటి సమస్యలను దూరం చేస్తాయి. ఒక కప్పు స్ట్రాబెర్రీలో 90 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటుంది. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఇమ్యూనిటీని పెంచుతాయి.

క్యారెట్లను సలాడ్ రూపంలో తీసుకోండి

క్యారెట్స్.. బీటా కెరోటిన్తో అనే పోషకంతో నిండి ఉంటుంది. ఇవి మన కంటిచూపుకి చాలా ముఖ్యమైన పోషకం. వీటిని రెగ్యులర్గా తినడం మంచిదే. కానీ, ఎప్పుడూ ఒకేలా చేసుకుని తినలేం. అందుకే డైటీషియన్ వీటిని ఎలా తింటే చెబుతోంది. ఆ విధంగా క్యారెట్ను హ్యాపీగా తింటే ఏ సమస్యలు రావు. అదే విధంగా అనేక రకాలుగా వీటిని వండుకోవచ్చు. దీంతో ఒకే రకమైన వంటకాలు తిన్న ఫీలింగ్ ఉండదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

క్యారెట్స్లోని పోషకాలు..

క్యారెట్స్లో అనేక ప్రొటీన్స్ ఉన్నాయి. ఇందులో ఉండే ఎక్కువగా ఉండే విటమిన్స్, మినరల్ కంటెంట్ ఇమ్యూనిటీని పెంచి ఆరోగ్యకరమైన చర్మాన్ని ఇస్తాయి. కొలెస్ట్రాల్ తగ్గించేందుకు, దంత ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, గుండెను రక్షించేందుకు సాయపడతాయి. వీటిని పొందాలంటే మీరు వాటిని కచ్చితంగా మీ డైట్లో చేర్చుకోవాల్సిందే. అయితే, రోజు ఒకేలా తింటే బోర్ కొడుతుంది. కాబట్టి, డిఫరెంట్ వంటకాలను ట్రై చేయండి. దీంతో మీకు హ్యాపీగా తినాలనిపిస్తుంది.

క్యారెట్ సలాడ్..

కావాల్సిన పదార్థాలు.. 4 కప్పుల క్యారెట్ తురుము, అరకప్పు ఎండు ద్రాక్ష లేదా క్రాన్బెర్రీస్, అరకప్పు నట్స్(వాల్నట్స్ లేదా బాదంని తరుగి తీసుకోవచ్చు), పార్సీ తరుగు, కొత్తిమీర 1 టేబుల్ స్పూన్లు, ఆలివ్ ఆయిల్ 2 టేబుల్ స్పూన్లు, నిమ్మరసం 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు, మిరియాల పొడి రుచికి సరిపడా.

తయారీ విధానం.. క్యారెట్ తురుము, ఎండు ద్రాక్ష లేదా క్రాన్బెర్రీస్, తరిగిన నట్స్, కొత్తిమీర తరుగుని మిక్సింగ్ గిన్నెలో వేయండి. ఓ చిన్న గిన్నెలో ఆలివ్ ఆయిల్, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి వేయండి. క్యారెట్ మిశ్రమంపై వీటిని వేసి టాస్ చేయండి. దీనిని సర్వ్ చేసే ముందు ఫ్రిజ్లో కూడా పెట్టొచ్చు.

క్యారెట్ పచ్చడి..

కావాల్సిన పదార్థాలు.. 4 కప్పుల క్యారెట్ ముక్కలు, 1 కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్, 1 కప్పు నీరు, 2 టీ స్పూన్ల ఉప్పు, 1 టీ స్పూన్ ఆవాలు, 2 టీ స్పూన్ మెంతులు, అర టీ స్పూన్ వాము, రెండు రెబ్బల వెల్లుల్లి

తయారీ విధానం.. పచ్చడి కోసం ముందుగా లిక్విడ్ తయారు చేయాలి. అందుకోం ముందుగా ఆపిల్ సైడర్ వెనిగర్, నీరు, ఉప్పు, ఆవాలు, మెంతులు, వెల్లుల్లిని ఓ పెద్ద గిన్నెలో కలపండి. ఇప్పుడు ఇందులోనే క్యారెట్ ముక్కలు వేసి బాగా కలపండి. ఇప్పుడు స్టౌ ఆన్ చేసి ఈ గిన్నెని దానిపై పెట్టి క్యారెట్లు మెత్తగా అయ్యే వరకూ ఉడికించండి. తర్వాత స్టౌఆపేయండి. చల్లారిన తర్వాత మెంతులు అలా అయినా వేయొచ్చు. లేదా పొడి అయిన చల్లొచ్చు. పూర్తిగా చల్లబడ్డాక దీనిని గాజు జార్లో వేసి ఫ్రిజ్లో పెట్టొచ్చు. దీంతో నెల వరకూ నిల్వ ఉంటుంది. రెగ్యులర్ పచ్చళ్ళ కంటే ఇది చాలా బావుంటుంది. అదే విధంగా హెల్తీ కూడా.

క్యారెట్ సూప్..

కావాల్సిన పదార్థాలు.. ఆలివ్ ఆయిల్ 1 స్పూన్, 1 ఉల్లిపాయ తరుగు, 3 వెల్లుల్లి రెబ్బల తరుగు, 2 కప్పుల క్యారెట్ ముక్కలు, 1 టేబుల్ స్పూన్ అల్లం తురుము, చికెన్ లేదా కూరగాయలు ఉడకబెట్టిన నీరు 4 కప్పులు. ఉప్పు, మిరియాల పొడి రుచికి తగినంత.

తయారీ విధానం.. ఓ ప్యాన్ తీసుకుని అందులో ఆలివ్ ఆయిల్ వేసి వేడి అయ్యాక ఉల్లి, వెల్లుల్లి తురుము వేసి 5 నిమిషాల పాటు వేయించాలి. ఇప్పుడు క్యారెట్స్, అల్లం తురుము వేసి కూరగాయలు ఉడికించిన నీరు పోసి క్యారెట్లు బాగా ఉడికించండి. ఇప్పుడు ఉడికిన ముక్కల్ని బ్లెండర్లో వేసి మెత్తగా మిక్సీ పట్టండి. ఉప్పు, మిరియాల పొడి చల్లి వేడివేడిగా సర్వ్ చేయండి.

షుగర్ పేషెంట్స్కి కాళ్ళపై గాయాలు ఎందుకు అవుతాయి..

అల్సర్ డయాబెటిస్ మెల్లిటస్, డయాబెటిక్ ఫుట్ అనేది ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. సరైన జీవనశైలి లేకపోవడం, ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల అధిక బరువు పెరుగుతోంది. దీని వల్లే ఇతర సమస్యలు కూడా వస్తాయి. అయితే, షుగర్ పేషెంట్స్కు సాధారణంగా వచ్చే సమస్యల్లో డయాబెటిక్ ఫుట్ కూడా ఒకటి. ఇది షుగర్ ఉన్నవారికి పాదాలపై పుండ్లని, గాయాలని చేస్తుంది. ఇవి రాకుండా ఉండాలంటే ఏం చేయాలి. వచ్చాక ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

డయాబెటిక్ ఫుట్ రావడానికి కారణాలు.. కొన్ని సార్లు న్యూరోపతి కారణంగా ఈ సమస్య వస్తుంది. దీంతో పాటు, గాజు ముక్కల మీద అడుగు పెట్టడం, గాయాలవ్వడం వల్ల ఈ సమస్య వస్తుంది. అయితే, గాయలైనప్పుడు నొప్పి లేకపోతే, స్పర్శ లేకపోతే గమనించండి. ఇలాంటివి అలవ్యంగా గమనిస్తే అది ప్రమాదంగా మారొచ్చు. నరాల వ్యాధి కూడా పాదం అంతర్గత కండరాల పనితీరు కోల్పోయేలా చేస్తుంది.

ఇక ఇమ్యూనిటీ తగ్గడం వల్ల డయాబెటిక్ మెల్లిటస్ ఎక్కువ అవుతుంది. దీంతో తీవ్రమైన ఇన్ఫెక్షన్ పెరుగుతుంది. రక్త సరఫరా తగ్గడం వల్ల ఇన్ఫెక్షన్ స్పీడ్గా స్ప్రెడ్ అవుతుంది. ఇలా త్వరగా ఇన్ఫెక్షన్ కొన్ని గంటల్లోనే ప్రమాదంగా మారొచ్చు.

రక్త సరఫరా ఎందుకు తగ్గుతుంది.. వృద్ధాప్యం కారణంగా ధమనులు గట్టి పడతాయి. దీనిని ఆర్టెరియోస్క్లెరోసిస్ అంటారు. ధమనులు తక్కువగా పనిచేయడం, పూర్తగా మూసుకుపోవడం వల్ల నడకలో, కండరాల తిమ్మిరిలో నొప్పి వస్తుంది. తీవ్రమైన వ్యాధి పుండు, గ్యాంగ్రీన్కి కారణమవుతుంది.

పాదాల సమస్యను తగ్గించేచ్చా.. పాదాల సమస్యలు వస్తే ముందుగా రక్తంలో చక్కెరను నియంత్రించాల్సి ఉంటుంది. పొగాకు, పొగ తాగే అలవాటు ఉంటే తగ్గించాలి. దీని వల్ల రక్తపోటు ఇతర సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. పిల్లెనంతగా శారీరక శ్రమ అవసరం. దీనికోసం నడుస్తుండాలి. నడవడం వల్ల గుండెకి కూడా మంచిదని గుర్తుపెట్టుకోవాలి.

ఎలాంటి జాగ్రత్తలు.. పాదాలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. పాదాలపై మచ్చలు ఉంటే జాగ్రత్త పడాలి. రోజూ పాదాలను గోరువెచ్చని నీరు, సబ్బుతో కడగాలి. పాదాలు ఆరేలా చూసుకోండి. ఎందుకంటే తడి చర్మం అనేది శిలీంద్రాలు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. మడమలు, కాలి పగుళ్ళు లేకుండా చూసుకోండి. వాసెలిన్, మాయిశ్చరైజర్ రెగ్యులర్గా రాస్తుండండి. మృదువైన, మంచి చెప్పులను వాడండి. షూ వాడేటప్పుడు లోపల చిన్న రాళ్లు, ముల్లులు లేకుండా చూసుకోండి. గోర్లు మరి చిన్నగా ఉండేలా కట్ చేయొద్దు. చర్మం కట్ కాకుండా చూసుకోవాలి. కార్న్, కాల్యూస్ వంటి సమస్యలు ఉంటే డాక్టర్ని కలిసి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఇలాంటి సమస్యలు ఉన్నప్పుడు కాలిని క్లీన్ చేసేందుకు ప్యూమిస్ రాయి వాడొద్దురోజువారీగా పాదాలను చెక్ చేస్తుండాలి. ఏవైనా గాయాలు, పగుళ్ళు, చర్మం బొబ్బలు, వాపులు, రంగులో మార్పు ఇలా ఏం ఉన్నా జాగ్రత్తగా పరిశీలించాలి. చెప్పులు లేకుండా అస్సలు నడవొద్దు. ఆరుబయట అయినా, తోటలో అయినా, ఇంట్లో అయినా చెప్పులు వేసుకుని నడవడం మంచిది. హీటర్లు, వేడి నీటి బాటిల్స్ కాలిపై నేరుగా పెట్టొద్దు. దీని వల్ల కాలు కాలే ప్రమాదం ఉంది.

డయాబెటిక్ ఫుట్కి సర్జరీ.. డయాబెటిక్ ఫుట్ ఉంటే మొదట్లోనే ట్రీట్మెంట్ తీసుకోవాలి. చనిపోయిన కణజాలం ఎక్సిషన్, చీము పారడం వంటి వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. అవసరమైత డ్రెస్సింగ్ చేస్తారు. రక్త సరఫరా తగ్గిన రోగులకు యాంజియోప్లాస్టీ, బైపాస్ టు లెగ్, పాద ధమనుల ద్వారా కాలు, పాదాలకు రక్త సరఫరా అయ్యేలా చూస్తారు. డయాబెటిక్ ఫుట్ని మంచి ట్రీట్మెంట్తో సాల్వ్ చేయొచ్చు. లేదెస్ట్ వాస్కులర్ సర్జికల్ టెక్నిక్స్ అవసరం ఉంటుంది.

ఉదయం, రాత్రి అరటి పండు తింటున్నారా

మనకు విరిగా లభించే పండ్లలో అరటి పండు ఒకటి. ఈ అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి, మెగ్నీషియం, కాపర్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి అన్ని రకాల పోషకాలు ఉంటాయి. వీటి వల్ల శరీరానికి అనేక లాభాలు ఉన్నాయి. అయితే ఈ అరటి పండ్లను ఎప్పుడు తింటే మంచిది.. ఉదయం తినాలా లేక రాత్రి తినాలా లేక ఎప్పుడుపడితే అప్పుడు తినాలా.. అంటే..

ఎసిడిటీని నివారించడానికి ఉదయాన్నే అరటిపండ్లు తినడం ఉత్తమమని పోషకాహార నిపుణురాలు చెబుతున్నారు. కాగా చాలా మంది అరటిపండ్లను ఉదయాన్నే తినడానికి వెనకాడుతుంటారు. నిజానికి అరటిపండ్లు అసిడిటీ ఉన్నవారు ధైర్యంగా తినగలిగే ఆహారమని చెబుతున్నారు. ఎందుకంటే దాని నుంచి యాసిడ్ రిఫ్లక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ఎసిడిటీని నివారించడానికి అరటిపండ్లు ఎంతగానో ఉపయోగపడతాయట.

దగ్గు, జలుబు అరటి పండు దగ్గు, జలుబు, ఆస్తమా, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు మాత్రం రాత్రిపూట అరటిపండుకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రపోయే ముందు అరటిపండు తినడం వల్ల శ్లేష్మం పెరిగే ప్రమాదం ఉంది. ఫలితంగా సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందట. అరటిపండ్లు మలబద్ధకాన్ని నివారించడానికి కూడా గొప్పగా ఉపయోగపడతాయి.

నీళ్ల ఉదయం పరగడుపున గ్లాస్ లేదా రెండు గ్లాసుల నీటిని తాగిన తర్వాత అరటిపండ్లను తింటే మంచిదట. అరటిపండ్లకు బరువుగా నల్ల ఎండుద్రాక్ష లేదా బాదం పప్పులను కూడా తినొచ్చట. అయితే రాత్రి సమయంలో మెటబాలిజం స్థాయి తక్కువగా ఉంటుంది. ఆటువంటి పరిస్థితిలో, అరటిపండు తినడం వల్ల బరువు పెరిగి ఊబకాయం వచ్చే సమస్యలు ఉన్నాయి. పైగా అరటిపండ్లు జీర్ణం కావడానికి సమయం తీసుకుంటుంది. కాబట్టి రాత్రి నిద్రపోయే ముందు అరటిపండుకు దూరంగా ఉండడమే మంచిదట. మన శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్ సి, విటమిన్ బి 6 తో సహా ఎన్నో ఇతర ముఖ్యమైన ఖనిజాలు, ఫోలేట్ మొదలైనవి అరటిపండ్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు తెలియని ఎన్నో ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. రోజుకు ఒక అరటిపండును తింటే చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉండదు. ఇది కొలెస్ట్రాల్ లెవెల్స్ ను నియంత్రణలో ఉంచుతాయి.

థైరాయిడ్ ఉన్నవారు క్యాలీఫ్లవర్ తినకూడదు

ఆహారంలో భాగంగా మనం నిత్యం తినే ఆకుకూరలు, కూరగాయలు మన ఆరోగ్యాన్ని కాపాడడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. మన శరీరానికి కావలసిన పోషకాలను అందించి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలకు కారణమవుతాయి కూరగాయలు. అయితే కొన్ని రకాల కూరగాయలను పరిమితికి మించి తినకూడదు. అలా తినడం వల్ల లేనిపోని సమస్యలను కొని తెచ్చుకోవడమే అవుతుంది కూడా. ఇక అలా ఎక్కువగా తినకూడని వెజిటెబుల్స్లో క్యాలీఫ్లవర్ కూడా ఒకటి. మనలో చాలా మంది క్యాలీ ఫ్లవర్ను ఎంతో ఇష్టంగా తింటారు. కాలీఫ్లవర్ కర్రి, ఫ్రై, మంచూరియా ఇలా ఎవరికి నచ్చినవి వాళ్ళు చేసుకుంటూ ఉంటారు.

క్యాలీఫ్లవర్ మన ఆరోగ్యానికి కూడా మంచిదే. ఇక క్యాలీ ఫ్లవర్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ కె, ఫైటో న్యూట్రిఎంట్స్, పోలేట్ పుష్కలంగా ఉంటాయి. అయితే క్యాలీఫ్లవర్ గ్లూకోసినోలేట్స్ అనే సల్ఫర్ రసాయనాలను కలిగి ఉంటుంది. అందువల్ల దీనిని తినడం కొంతమందికి సమస్యాత్మక పరిస్థితులకు తీసుకురాగలదు. మరి ఎవరు క్యాలీఫ్లవర్ను తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..

థైరాయిడ్ సమస్య: థైరాయిడ్ సమస్య ఉన్నవారు క్యాలీఫ్లవర్కు దూరంగా ఉండాలి. థైరాయిడ్ సమస్య వున్నవాళ్లు దీనిని తమ ఆహారంలో తీసుకుంటే T-3, T-4 హార్మోన్లు పెరిగి థైరాయిడ్ సమస్యని ఎక్కువ చేస్తాయి.

కడుపులో గ్యాస్: క్యాలీఫ్లవర్లో రాఫినోస్ అనేది హానికరమైన పదార్థం కూడా ఉంటుంది. ఇది ఒక కార్బోహైడ్రేట్. ఎక్కువ కార్బోహైడ్రేట్ తింటే అది చిన్న పేగు నుంచి పెద్ద పేగులకు వెళ్లి.. బ్యాక్టీరియా కిణ్వ ప్రక్రియ మొదలు పెట్టడంతో.. కడుపులో గ్యాస్ కలుగుతుంది. కడుపు కూడా ఉబ్బుతుంది.

బరువు సమస్య: బరువు పెరగాలి అనుకుంటే క్యాలీఫ్లవర్ను ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే దీన్ని తీసుకుంటే ఆకలి పుట్టదు. అలానే పాలిచ్చే తల్లుల్లు కూడా దీనిని తీసుకోకూడదు.

చిన్నపిల్లలు ఉన్నవారు తప్పనిసరిగా పెంచుకోవలసిన మొక్క ఇది

భారతీయుల వంటట్లో అనేక ఔషధాలకు గని వంటది. పోపుల పెట్టెలోని ఎన్నో పదార్థాలు ఆరోగ్య సమస్యలను నివారించడే కాక పలు విధాలైన ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇక ప్రతి ఇంట్లో ఉండాల్సిన వస్తువు వాము గింజలు అయితే.. ప్రతి ఇంటి పెరట్లో కచ్చితంగా ఉండవలసిన మొక్కలలో వాము కూడా ఒకటి. ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు ఈ వాము మొక్కలు పెంచుకోవడంతో ఎన్నో ప్రొబ్లెమ్స్ నుంచి ఈజిగా బయటపడతారు. ఇక వాము గింజలను వంటకాలతో పాటు పలురకాల పానీయాలు తయారీకోసం ఉపయోగిస్తారు. వాము చక్కని సువాసనను అందిస్తుంది. వాములోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ప్రొటీన్స్ వంటి ఖనిజాలు శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాము గింజలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అదేవిధంగా వాము మొక్క ఆకులు అంతే మేలు చేస్తాయి.

అందుకనే కనీసం మూడు నెలలకు ఒక్కసారి అయినా వాము పొడి కాని వాము ఆకు కాని వాడితే కడుపు సమస్యలు తొలగిపోవడంతో పాటు అది శుభ్రపడుతుంది. వాము ఆకు అప్పుడప్పుడు వాడినా ఆరోగ్యానికి చాలా మంచిదేనని ఆయుర్వేద నిపుణులు చెప్పారు. ఈ వాముకులో అనేక విశిష్ట లక్షణాలు ఉన్నాయి. మరి వాము ఆకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

చిన్న పిల్లలకు అజీర్తితో కడుపునొప్పి నివారణకు వాము ఆకు మంచి ఔషధం. వాము ఆకు రసంలో తేనె కలిపి చిన్న పిల్లలకు ఇస్తే వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇక తరచుగా చిన్న పిల్లలు దగ్గు, జలుబు, ఇన్ఫెక్షన్స్ వంటివి వాటితో ఇబ్బంది పడుతుంటే.. వాటి నుంచి ఉపశమనం కోసం వాము ఆకు నీరు మంచి మెడిసిన్.

కాలిన గాయాలు, మచ్చలను వాము తగ్గిస్తుంది. దీనిలో యాంటీ సెప్టిక్ గుణాలు గాయాలను తగ్గించడానికి ఉపయోగపడతాయి.

వాము ఆకు తలనొప్పి తగ్గించడంలో ఔషధంగా పనిచేస్తుంది. వాము ఆకు రసాన్ని తలనొప్పి ఉన్న చోట రాస్తే త్వరగా తగ్గుతుంది.

ఏవైనా పురుగులు శరీరంపై కుడితే వాటిపై వాము ఆకును రుద్దాలి. ఇలా చేయడం వల్ల శరీరంలోని విషం బయటకు వస్తుంది.

వాము ఆకులను నమిలితే జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

వికారం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు వాము ఆకు చక్కటి పరిష్కారం.

వాము ఆకును ఔషధంగానే కాదు ఆహారపదార్థాల్లో కూడా ఉపయోగించవచ్చు. వాము ఆకుతో బజ్జీలు వేసుకొని తినవచ్చు.

వాము ఆకుతో పెరుగు పచ్చడి చేసుకుని తింటే రుచికరంగా ఉండడంతో పాటు అజీర్తి సమస్యలు కూడా దూరమవుతాయి.

వాము ఆకు రసం కూడా పెట్టుకోవచ్చు.ప్రతి ఇంటి పెరట్లో వాము మొక్క ఉంటే పిల్లలతో పాటు పెద్దలకు కూడా ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది.

మహిళల ఆరోగ్య జీవనశైలి పై అవగాహన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 11వ వార్డు గాంధీ నగర్ లో క్రైస్ట్ కంపాషన్ ఫర్ వెల్ఫేయిర్ సంస్థ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య జీవన శైలిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల, బాలికల సంపూర్ణ ఆరోగ్యంపై ఎలా దృష్టి పెట్టాలో వివరించారు.యుక్త వయసులో ఉన్న బాలికలకు శారీరక శుభ్రత, పౌష్టికరమైన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. తల్లులు తమ పిల్లలకు శారీరక శుభ్రత, క్రమశిక్షణ,ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మెడికల్ అధికారులు డా.అనిత, డా.జ్యోతి, డా.సంతోష్ లు మహిళలు,యుక్త వయస్సు బాలికలు తీసుకునే పౌష్టిక ఆహారం గురించి,ఋతుస్రావ సమయంలో శుభ్రత, ఆరోగ్య సమస్యల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఐరన్, జింక్, మినరల్స్, విటమిన్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.అనంతరం క్రైస్ట్ కంపాషన్ ఫర్ వెల్ఫేయిర్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలకు సానిటరీ నాప్కిన్ కిట్స్, హాండ్ వాష్ మెటీరియల్ మేయర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, వెల్ఫేయిర్ సంస్థ అధ్యక్షులు ప్రభుదాస్,ఆశా కార్యకర్తలు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజలకు మేలు కలిగించే అంశాలను తన పద్యాల ద్వారా చెప్పిన వేమన ప్రజా కవి అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన యోగి వేమన జయంతి కార్యక్రమంలో ఆయన వేమన చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న చాందస భావాలను ఖండించారని, తన పద్యాల ద్వారా సామాజిక చైతన్యం కలిగించారన్నారు. వేమన అన్ని అంశాలను స్పృశిస్తూ మంచి చెడులను గూర్చి విశదీకరించాలన్నారు. ఆయన పద్యాలు నేటికీ ఆచరణీయమని చెప్పారు. వారు చెప్పిన పద్యాలలోని సారాన్ని గ్రహించి సామాజిక మార్పులు తీసుకు రావాలన్నారు. ఐక్య రాజ్య సమితి - యునెస్కో విభాగం వారు మేటి ప్రపంచ భాషా కవుల్లో ఒకరిగా వేమనను ఎన్నుకొని ఆ రచనలను పలు భాషలలోకి అనువదింపజేయటం వారి గొప్పదనానికి నిదర్శనమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కలెక్టరేట్ పరిపాలనాధికారి ఏ. శ్రీనివాసరావు పర్యవేక్షకులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ప్రసాదరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లిప్ కార్ట్ హెూల్‌సేల్లో ఇన్నీ ఫ్లిప్‌లర్లు, కిరణాల కోసం రిపబ్లిక్ డే స్పెషల్

జనవరి 19 నుంచి 26వ తేదీ వరకు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశం స్వదేశీ ఫ్లిప్ కార్ట్ గ్రూపు ఫ్లిప్ కార్ట్ హెూల్‌సేల్ డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్, సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్ ప్రారంభించామని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎన్ తెలిపారు. 'Munafe ki Parade'అనే థీమ్‌తో ఆఫర్ వ్యవధిలో విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌తో లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఈవెంట్ జనవరి 19 నుంచి 26వ తేదీ వరకు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని తెలిపారు. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు డీల్‌లతో నిర్వహించనున్నామన్నారు. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్' మరిన్నింటిని వాక్-ఇన్ ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు.

74వ గణతంత్ర దినోత్సవం కోసం సన్నద్ధమవుతున్నందున, మా సభ్యుల కోసం 'Munafe ki Parade' థీమ్‌తో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి వ్యాపారంలో ప్రయోజనం పొందడంతో పాటు పెరిగిన పొదుపులను ఆస్వాదించవచ్చని తెలిపారు. ఈ ప్రయత్నం మన ఆర్థిక వ్యవస్థ వృద్ధికి కీలకమైన దేశంలోని చిన్న వ్యాపారులకు విలువను అందించడానికి సాధికారత కల్పించడానికి మా దృష్టిని మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు. మా సభ్యులు తమ తుది వినియోగదారులకు విలువను విస్తరించడానికి లాభాలను వేగవంతం చేస్తూ వారి వ్యాపారాలను స్కేల్ చేయడానికి వీలు కల్పించే ఈవెంట్ అన్నారు.

ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ సాంకేతిక నైపుణ్యం లోతైన మార్కెట్ అవగాహన కిరణాలు, ఎంఎస్ఎంఈ కోసం సంపూర్ణ అర్థవంతమైన వృద్ధి పర్యావరణ వ్యవస్థను అనుమతిస్తుందన్నారు. దాని డిజిటల్-ఫస్ట్ విధానాన్ని బట్టి, ప్లాట్‌ఫారమ్ అనేక విలువ జోడింపులను అందిస్తుంది, ఇవి చిన్న బ్రాండ్‌లకు సమాచారంతో కూడిన వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడతాయన్నారు.

పాడి రైతుల ఆరాధ్యుడు తులసీరావు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పాడి పరిశ్రమ అభివృద్ధికి విశాఖ డెయిరీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసీరావు పాడి రైతులకు ఆరాధ్యుడని టిటిడి ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు.ఇటీవల తీవ్ర అస్వస్థతో మరణించిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసిరావు దశదినకర్మ ఎలమంచిలిలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు తులసీరావుకు నివాళులర్పించారు.

యలమంచిలిలో ఏర్పాటు చేసిన తులసీరావు సంస్మరణ కార్యక్రమంలో శ్రద్ధాంజలి ఘటించిన వై.వి.సుబ్బారెడ్డి, గుడివాడ అమర్నాథ్. అమర్నాథ్ మాట్లాడుతూ అనేకమంది పాడి రైతులకు ఆర్థిక స్వావలంభన కలిగించారని తులసీరావు సేవలను శ్లాఘించారు. విశాఖ డెయిరీ ఖ్యాతిని దశదిశలా వ్యాపింప చేసిన తులసీరావు వివిధ ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలు చేపట్టారని, క్షీర విప్లవంతో ఆంధ్ర కురియన్ గా పేరుగాంచిన తులసీరావు లేని లోటు తీర్చలేనిది మంత్రి అమర్నాథ్ అన్నారు. తులసీరావు కుమారుడు ఆడారి ఆనంద్ కుమార్, కుటుంబ సభ్యులకు సుబ్బారెడ్డి, అమర్నాథ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు అవంతి శ్రీనివాసరావు, కురసాల కన్నబాబు, యు.వి. రమణ మూర్తిరాజు, తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జూదం ,కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై దాడులు నిర్వహించిన పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ గౌతమి ఆదేశాల మేరకు బుధవారం పోలీసులు అసాంఘిక కార్యక్రమాలు పాల్పుడుతున్న వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు .అనకాపల్లి జిల్లా పోలీసులు జూదం, కోడి పందాలు ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి 13 కేసులు నమోదు చేసి, 33 మందిని అరెస్టు చేసి, 20,660 రూపాయలు నగదు, 13 పందెం కోళ్ళు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి, 5 కేసులు నమోదు చేసి, 5గురిని అదుపులోను తీసుకుని, 33 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతి కి భంగం కలిగించిన 40 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మంది పై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 510 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా 1,11,750 రూపాయలను విధించారు ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 20 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటి వరకు 5,09,059 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,445 మంది తో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఎన్క్రోచ్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబాలు తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు. గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫేస్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఓటిపి ఫ్రాడ్ మరియు తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కనేరాంబద్రపురం వద్ద గురువారం సిపిఎం పార్టీ గిరిజన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతుల పండించిన ఆదిత్య ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ పతిక విలాకల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు కొల్లు సాంబమూర్తి గిరిజన సంఘం నాయకులు ఈశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శివ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేద్దామని చెప్పినప్పుడు కూడా కేవలం మిగతా ధాన్యాలనుకుంటున్నారు తప్ప అర్జీల సాంబ మసూరి ధాన్యం ఎక్కడా కొనే పరిస్థితి లేదని ఈ సందర్భంగా రాంబద్రపురం గ్రామంలో గల సచివాలయం సిబ్బందిని అడగ్గా మాకు ఇప్పటివరకు ఎటువంటి అనుమతి లేదని ఇకనుండి అనుమతులు పస్తే రేపటి నుండే ధాన్యాన్ని కొనుగోలు చేద్దామని చెప్పడం జరిగిందని అలాగే ఒకవేళ మేము ట్రక్ సిటీ తీస్తాము కానీ వీల్లైతే మీరు రైస్ మిల్లర్ల యాజమాన్యంతో మాట్లాడుకోవాలని సచివాలయం సిబ్బంది చెప్పడంతో గిరిజన రైతులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని కావున వెంటవెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగతా దాన్యం మాదిరిగే అర్జీల ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకటించిన రేటు నుంచి అర్జీల ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గిరిజన రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాం లేని యెడల ఈ విషయం పైన త్వరలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గారికి కూడా తెలియచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాములు ఈశ్వరరావు గంగులు గంగరాజు పాల్గొన్నారు.

మహాకవి యోగి వేమనకు నగర మేయర్, కమిషనర్ ఘన నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా కవి యోగి వేమన జయంతిని గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు మాట్లాడుతూ అలతి-అలతి పదాలతో జీవిత వేదాన్ని పద్య రూపంలో అందించిన వేమన మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈయన 1652 నుండి 1730 సంవత్సరంల వరకు జీవించారని, కొండవీటి రెడ్డి రాజ వంశానికి చెందిన వారిని చరిత్ర ద్వారా తెలుస్తుందన్నారు. తెలుగు భాష ఉన్నంత వరకు నీతి పద్యాల సారాన్ని విశ్వవ్యాపితం చేసిన మహానుభావులని తలచుకునే రోజొచ్చిందన్నారు. జీవితంలో ఎలా ఉండాలి, ఎలా బతకాలి లాంటి వేదాల్ని మనకు చెప్పిన వేమన ధన్యుడన్నారు. విదేశీయులు సైతం వేమన శతకాన్ని ఆదరించారని, మహానుభావుడు సీపీ బ్రౌన్ వేమన పద్యాలని 1839 సంవత్సరంలో పుస్తక రూపంలో అందించారని గుర్తు చేశారు. ఆయన పద్యాలు పామరులకు కూడా అర్థమయ్యే విధంగా ఉంటాయని, సంఘ సంస్కర్త, ప్రజాకవి అయిన వేమన పద్యాలలో స్త్రీల సంప్రదాయము, మూఢనమ్మకాల ఖండన, నైతిక విలువలు, కుల వివక్షత, సర్వ సమానత్వం పైన ఉండేవన్నారు. కార్యక్రమంలో భాగంగా వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాబాల శ్రీనివాసరావు, అదనపు కమిషనర్లు వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, ప్రధాన ఇంజినర్ రవికృష్ణ రాజు, డిసిఆర్ ఫణిరాం తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని అనకాపల్లి వాకర్స్ క్లబ్, శ్రీవేంకటేశ్వర సర్పంగ్ హెూం, మేడికోవర్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో " గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం" గురువారం జరిగింది. వాకర్స్ ఏవిపి డాక్టర్ డి డి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ కుసుమ వైద్య పరీక్షలు నిర్వహించారు. సతీష్ హరి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వాకర్స్ లో అధ్యక్షుడు ఎల్లపు సాంబ శివ పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసెట్టి రామకృష్ణ, రాపేటి నారాయణ రావు, నల్లా దేముల్లు , దొడ్డి మాణిక్యాల రావు, బుద్ధ శ్రీనివాస రావు, గంటి రవి కుమార్ , కనిసెట్టి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం, పెదభోగిలి గ్రామ పంచాయతీ, బుడ్డిపేట గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నేడు 170వ రోజున చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందచేసిన సంక్షేమ సహాయాన్ని తెలియజేసి వారి వద్ద నుంచి పెద్ద యెత్తున దీవనలు, ఆశీర్వాదములు పొందటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ద్వితీయ సంవత్సరం ఏం బి ఏ విద్యార్థులకు ఐ సి ఐ సి ఐ బ్యాంకు హెచ్. ఆర్ టీం వారు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు . ఇందులో మొదటి రౌండ్ లో గ్రూప్ డిస్కషన్ ,రెండవ రౌండ్ లో పెర్సనల్ ఇంటర్వ్యూ నిర్వాహించారు . ఈ ప్రాంగణ నియామకాలలో 30 మంది విద్యార్థులు పాల్గొనగా 12 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన విద్యార్థులకు 3 .84 లక్ష ల ప్యాకేజ ని హెచ్. ఆర్ టీం వారు నిర్ణయించి వారికి అసిస్టెంట్ మేనేజర్ క్యాడర్ ను ఇస్తున్నట్లు తెలియజేసారు . ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నర్సింహం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏం బి ఏ విద్యార్థులు ఐ సి ఐ సి ఐ బ్యాంకు కు ఎంపిక అవుతారని అలాగే ఐ సి ఐ సి ఐ బ్యాంకుతో ఎం ఓ యు కుదుర్చుకున్నామని తెలియజేసారు . ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, ఏం బి ఏ విభాగాధిపతి డాక్టర్ పి. వి రామ్ కుమార్, టిపిఓ హేమంత్ కుమార్, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతకోసం కోలుకోలేని దెబ్బ తీసిన పత్తి, మిరప పంటలు

అమరావతి: కర్నూలు జిల్లాలో పత్తి, మిరప పంటలు అన్నదాతను కోలుకోలేని దెబ్బ తీశాయి. ఉపాధి లేక కుటుంబ పోషణ భారమైంది. దీంతో.. ఊళ్లకు ఊళ్లే వలసబాట పట్టాయి. కోసిగి మండలం నుంచి బుధవారం ఒక్క రోజే దాదాపు పది వేల మంది కూలీలు వలస వెళ్లారు. కోసిగితో పాటు ఆర్లబండ, సజ్జలగూడెం, కందుకూరు, కోల్‌మాన్‌పేట, కామన్‌దొడ్డి, దుద్ది, చిర్తనకల్, సాతనూరు, అగసనూరు తదితర గ్రామాల నుంచి ఊళ్లన్నీ వలసబాట పట్టాయి. కోసిగిలోని 3వ వార్డులో బాగా పేరున్న రైతు బుగేనీ ఈరప్ప కుటుంబసభ్యులు మొదటిసారిగా వలసబాట పట్టారు. ఈ ఏడాది కరువు విలయతాండవం చేయడంతో వలసలు తప్పడం లేదని ఆర్లబండ గ్రామానికి చెందిన మజ్జిగ ఈరన్న ఆవేదన వ్యక్తం చేశాడు.మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామంలో బుధవారం రాత్రి పది వాహనాల్లో 600 మంది వలసబాట పట్టారు. రెండు రోజుల క్రితం కూడా 300 మంది వలస వెళ్లారు. దీంతో ఊరంతా ఖాళీ అయింది. కౌతాళం నుంచి సుమారు 200 కుటుంబాలు గుంటూరుకు వలస వెళ్లాయి. కొండక్కగేరి, ఎన్టీఆర్ నగర్, బైటగేరి గ్రామాల నుంచి నాలుగు వాహనాల్లో వెళ్లారు. అలాగే పాడలకుంట, మదిరె గ్రామాల నుంచి రెండు లారీల్లో వలసలు పోయారు. పెద్దకడబూరు మండలంలోని మురవణి గ్రామం నుంచి బుధవారం 20 కుటుంబాలు తెలంగాణకు వలస వెళ్లాయి.

మౌలిక సదుపాయాలు కల్పనకు మంత్రి అమర్నాథ్ హామీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం పంచాయతీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి అమర్నాథ్ ఆదేశాలు జారీ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామంలోని తారకరామానగర్, గణేష్ నగర్, శిరంశెట్టివానిపాలెం ప్రాంతాలలో మంత్రి అమర్నాథ్ పర్యటించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను ఆయన లబ్దిదారులకు అందజేశారు. తమ ప్రాంతాలలో మురుగునీటి కాలువలను నిర్మించాలని, అలాగే రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు మంత్రి అమర్నాథ్ ని కోరారు. దీనిపై స్పందించిన ఆయన పై మూడు ప్రాంతాలలో కాలువల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గణేష్ నగర్ లో 25 లక్షల రూపాయలతో రక్షిత మంచినీటి పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించడానికి అవసరమైన వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికారులు కేవలం గంటల వ్యవధిలోనే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయటం గమనార్హం. గడపగడపకు మంత్రి అమర్నాథ్ వెళ్ళినప్పుడు పెద్ద ఎత్తున మహిళలు హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. వృద్ధుల సైతం మంత్రి వద్దకు వచ్చి తమకు అందుతున్న పథకాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి అమర్నాథ్ తో పాటు వృద్ధులు కూడా కలిసి నడవడం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని, సమస్య ఏదైనా తమ ప్రభుత్వం దృష్టికి రాగానే వెంటనే పరిష్కార మార్గం చూపిస్తున్నామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రజలు చెబుతున్న వ్యక్తిగత సమస్యలను కూడా పరిగణలోకి తీసుకొని వాటిని కూడా పరిష్కరిస్తున్నామని ఆయన తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు మరి ఏ ప్రభుత్వాలు అందించలేదని, అందించలేమని అమర్నాథ్ చెప్పారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి కష్టాల్లో ఆదుకుంటున్నారని మళ్లీ ఆయననే ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అమర్నాథ్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతి , రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, అక్కిరెడ్డి పాలెం సచివాలయ కన్వీనర్లు నారాపిన్ని ప్రసాద్,మామిడి ధన లక్ష్మి, సీరంపెట్టి అప్పల రాజు, మాజీ ప్రెసిడెంట్ బొయిన పల్లి వెంకట రమ, ఎ.రాజశేఖర్, బొండా అప్పారావు, ఆర్. గోపి, పి శ్రీనివాస్, సర్పంచ్ లు సాలపు రెడ్డి నరసింగరావు, సాలపు కనక సన్యాశిరావు, ఈగల రాము నాయుడు, కలగా గున్నయ నాయుడు, సేనాపతి శ్రీను , జోగ నాగేశ్వరరావు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతా వారోత్సవాలు

విజయనగరం: ఈ నెల 18 నుండి 24 వరకు నిర్వహించనున్న రహదారి భద్రతా వారోత్సవాల్లో ప్రభుత్వ శాఖలన్న పాల్గొని ప్రమాదాల నివారణకు వారి సలహాలను, సూచనలను అందించాలని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఆదేశించారు. రహదారి ప్రమాదాలను తగ్గించడానికి శాఖల మధ్య సమన్వయం చాల అవసరమని అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా రహదారి భద్రతా కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఆర్.టి.సి బస్సులను రహదారి పై ఎక్కడబడితే అక్కడ ఆప కుండా నిర్దేశించిన స్టాప్ లలోనే ఆపేలా చూడాలని ఆదేశించారు. రైతు బజార్ల ముందు రహదార్ల పై దుకాణాలు అధిక సంఖ్య లో వెలుస్తున్నాయని, వాటిని నిరోధించాలని తెలిపారు. రాదారి భద్రత పై పాఠశాలల్లో, కళాశాలల్లో విద్య శాఖ ద్వార అవగాహన తరగతులను నిర్వహించాలన్నారు. ఈ వారోత్సవాల్లో రహదారి గుర్తులు, భద్రత పై విద్యార్థులకు క్విజ్ , వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించాలన్నారు. ఏలేశ్వరి సిలబస్ లో చేర్చి వారానికి ఒక తరగతి నిర్వహించాలని తెలిపారు. భోగాపురం హై వే పై పశువుల సంచారం , పాద చారుల క్రాసింగ్ వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. వాటిని నిరోధించడానికి చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలతో, సర్పంచ్ లతో సమావేశాలు నిర్వహించి అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. పోలిస్, జాతీయ రహదారుల శాఖ వారు సంయుక్తంగా తనిఖీ చేసి అవసరమగు చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాల పై ఓవర్ లోడ్ వలన, అధిక బరువు వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఒకరిద్దరికి అపరాధ రుసుం వేస్తే ఓవర్ లోడింగ్ తగ్గించవచ్చని అన్నారు. అదే విధంగా హెల్మెట్ వాడకాన్ని కూడా ప్రోత్సహించాలని, పోలీస్, రవాణా శాఖ లే కాకుండా రెవిన్యూ ఇతర శాఖలు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్.పి దీపిక పాటిల్ మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన, మరణించిన వారి ఫొటోలను, వాహనాలను రహదారి కూడళ్ళలో ప్రదర్శించాలని, వాటిని చూసే వారికి భయం, బాధ్యత కలుగుతాయని అన్నారు.

ఈ సమావేశం లో రవాణా శాఖ ఉప కమిషనర్ సుందర్, జిల్లా ఆరోగ్య అధికారి డా. రమణ కుమారి, డి.సి.హెచ్.ఎస్. డా. గౌరీ శంకర్, ట్రాఫిక్ డి.సి.పి ఎల్. మోహన రావు, డి.ఆ.ఓ లింగేశ్వర రెడ్డి , ఆర్.టి.సి , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ప్రజాకవి జయంతి వేడుకలు

విజయనగరం: ఘనంగా నిర్వహించబడ్డాయి.తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జ్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆచార్య జ్రా అప్పారావు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం వేమన జయంతిని అధికారకంగా ప్రకటించటమే కాక జయంతి ఉత్సవాలను అన్ని చోట్ల జరపాలని ప్రభుత్వం నిర్ణయించటం తెలుగు భాషా,సాహిత్యాభిమానుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డా యల్ బి కళాశాల తెలుగు విశ్రాంతాచార్యులు డా మరడాన సుబ్బారావు మాట్లాడుతూ వేమన దేశయ కవిత్వంలో కవిత్వం అల్లి లోకరీతిని,నీతిని తెలియజేసి ప్రజల జీవనాడిని తెలిపిన లోకకవి అన్నారు.ప్రజలలో నిరంతరం తిరుగుతూ సమస్త విషయాలపట్ల స్పృహాను పెంచుకొని సమాజంలోని లొసుగులను స్వార్థపూరిత ప్రజాజీవన విధానాన్ని ఎండగడుతూ చక్కని చిక్కని అలతిఅలతి పదాలతో పద్యాలల్లి సమాజ చైతన్యానికి ,సంఘసంస్కరణ దృక్పధానికి నాంది పలికారన్నారు.సమాజంలో కుటుంబ సంబంధ భాంధవ్యాలను ఎంతో పరిశీలన చేసిన వ్యక్తి అని వ్యక్తుల మానసిక చిత్తవృత్తిని అన్ని విధాల అవపోసన పట్టి వారి వ్యక్తిత్వాలను మార్చుకొవలసిన అవశ్యకతను నొక్కి వక్కాణించిన మానసిక తత్వవేత్త వేమన అనికొనియాడారు.ఆయన పద్యాలలో సూక్తులు దీపశక్తులుగా నిలిచి వెలుగులందించాయన్నారు. వేమనకు సహజంగా కవిత్వం అబ్బటంచేత యతి ప్రాసలు వాటంతటవే సందర్భోచితంగా వచ్చి ఆయా స్థానాలలో పొందికగా చేరాయన్నారు. మనిషి తనకు లోడుగా ఉన్నదను కోవటం బలం. ఆ బలాన్ని భగవంతుడుగా భావిస్తూ మనిషి జీవించాడని అయితే కొంతమంది స్వార్థపరులు ఆ భగవంతుడ్ని భయం గుప్పెట్లో బంధించి దుర్మార్గమైన కులవ్యవస్థను, మూఢాచారాలను, మూఢ విశ్వాసాలను పాడుగొల్పి సమాజాన్ని తనవైపు తిప్పుకొని అధికారాన్ని చెలాయించటానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని చివరకు భగవంతున్ని కూడ వదలకుండా గొప్పగా తిట్టిపోసిన ధైర్యసాహసి వేమన అని ,వేమన తొటి మనిషికి సహాయపడటమే దైవత్వం అని చెప్పిన మహనీయుడు అని తెల్పారు.మనుషుల్లో కులాలు గొప్పవనే ప్రాతిపదిక వదిలి గుణానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేసిన మొదటివ్యక్తి వేమనన్నారు.ఆయన కవిత్వంలో సామెతలు, జాతీయాలు, నుడులు తెలుగు తనాన్ని ఉట్టిపడే విధంగా,సందర్భోచితమైన ఉపమానాలు లోకపరిశీలనానుభవాలకు సంకేతంగా వాడిన సమర్థుడైన కవివేమన అంటూ ఆయన కవితారీతులు గూర్చి వివరించారు.వేమనది సమాతాతత్వం అని సర్వమానవ శ్రేయస్సే లక్ష్యంగా కవిత్వం అల్లారని అటువంటి వేమన పద్యాలను విదేశీయులు వెలికితీసి మనకు అందించారని వారిని తెలుగుజాతి మర్చిపోకూడదన్నారు.దాదాపు 40 దేశాల వాళ్ళు ఆయన పద్యాలను తమ భాషల్లోకి అనువదించుకొని తెలుగు పద్య మాధుర్యాన్ని ,విశేషమైన లోకరీతిని గ్రహించగలిగారన్నారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తూ వేమన సంఘసంస్కరణ భావజాలాన్ని తన రచనల ద్వారా సమాజానికి అందించిన మహనీయుడన్నారు. సమాజంలో అనాటి సాంఘీకజీవనంలో ప్రతి అంశాన్ని స్పృజించి సమాజ అభివృద్ధి నిరోధక విధానాలను తూర్చార బడుతూ పదునైన ఈటెలవంటి అటవెలది పద్యాలలో సులభశైలిలో అక్షరాయుధాన్ని సంధించి అశుకవితాధారలు కురిపించిన ప్రజాకవి వేమన అని కొనియాడారు.మరో విశిష్ట అతిథిగా హాజరైన సుధారాణి కొండపు (బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా)ఉత్తర అమెరికా) మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలలో తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ తెలుగు వాళ్ళంతా వసుధైక కుటుంబంగా జీవిస్తున్నామని ముఖ్యంగా అక్కడ పిల్లలకు విశ్వకవియైన వేమన పద్యాలను నేర్పిస్తూ ఆ పద్యాలలోని మాధుర్యాన్ని నీతిబోధక విషయాలను విశ్లేషిస్తూ వివరిస్తున్నామని విద్యార్థులు సులభంగా పద్యాలు నేర్చుకోవటానికి వీలుపడుతుందన్నారు.విదేశయులు కూడ వేమన పద్యాలను నేర్చుకుంటూ ఇంగ్లీష్ రైమ్స్ పాడుకుంటున్నట్లు మన పద్యాలు పాడుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పి కన్నయ్య, తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతారత్నం, డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి,డా కట్టిపోగు రత్నశేఖర్ ,డా సెంబ్యాల లావణ్య,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వరు (యోగి), బోధనేతర సిబ్బంది మరియు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో సీఎం కప్ 2023 క్రికెట్ పోటీలు ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా వైయస్సార్ సీఎం కప్-2023 క్రికెట్ టోర్నమెంట్ ను విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ క్రీడాకారుల ప్రోత్సహించాలని స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 15 వార్డులో గాను 40 టీం లను ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. క్రీడా పోటీలను పెట్టడం చాలా ఆనందంగా ఉందని, ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి 30 వేల రూపాయలు, రెండో బహుమతి 20000 రూపాయలు, మూడో బహుమతి పదివేల రూపాయలు, నాలుగో బహుమతిగా 5000 రూపాయలను నిర్ణయించారని క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్ విజయవంతం చేయాలని ఫైనల్ మ్యాచ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో 9 వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్, 12 వ వార్డు అక్కరమాని రోహిణి రామన్,19 వార్డ్ ఇంచార్జ్ సూరడా వెంకటలక్ష్మి, ఫారెస్ట్ డైరెక్టర్ వనం వరలక్ష్మి వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష,సచివాలయ కన్వీనర్లు సీనియర్, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు, రవాణా అధికారులు చేపట్టిన చర్యల వల్ల డిసెంబర్ నెలలో ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని ఇదే స్ఫూర్తితో మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సంవత్సరం ప్రమాదాలు 40 శాతం తగ్గించే పని చేయాలన్నారు. త్వరలో నిర్మాణం ప్రారంభించనున్న అనకాపల్లి రాజమండ్రి జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలను ముందుగానే తెలియజేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జిల్లాలో రోడ్లను పరిశీలించి భద్రతాపరంగా తీసుకోవలసిన చర్యలను గూర్చి తెలియజేయాలన్నారు. సూచికలు, హెచ్చరిక బోర్డులు, స్టాపర్ స్టాండ్స్, రేడియం స్టిక్కర్స్ మొదలైనవి ఏర్పాటు చేసేందుకు సి ఎస్ ఆర్ నిధులను ఉపయోగించుకోవా లన్నారు. రహదారి భద్రత అంశాలపై గ్రామాలు పాఠశాలలో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో ఎన్జీవోలు కూడా పాల్గొనేలా చూడాలన్నారు. ఎస్పీ సలహా మేరకు రోడ్డు ప్రక్కన చెట్లపై రేడియం స్టిక్కర్స్ అతికించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గౌతమి సాలి మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రాంతాలు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో జిల్లాలో 37 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ముఖ్యమైన కూడళ్ళలో ఆక్రమణ తొలగించడం, అప్రోచ్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయడం, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను పెట్టడం, స్పీడ్ గన్స్, నిర్దేశిత ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఆళ్లపాలెం, లంకెలపాలెం, అనకాపల్లి బైపాస్, కసింకోట మొదలైన ప్రాంతాలలో పోలీసులను ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. అందరి కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధించామని చెప్పారు.

జిల్లా రవాణా అధికారి ఎం. వీర్రాజు గత సమావేశంలో సభ్యుల సలహాల ప్రకారం జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన చర్యలు, ఇకముందు తీసుకోబోవు చర్యలను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి. సూపర్ వెంకటరమణ, ఎన్ హెచ్ ఏ ఐ పిడి శివశంకర్ ఆర్డిఓ పిడి లక్ష్మీపతి, డిఎంహెచ్వో డాక్టర్ ఏ. హేమంత్, ఈ ఈ ఆర్ అండ్ బి, రవాణా, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేమన రాసిన పద్యాలు యువతకు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని జిల్లా కలెక్టర్ డా .ఎ . మల్లికార్జున అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యోగి వేమన జయంతి సందర్భంగా వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల క్రితం రోజుల్లోనే సమాజ కట్టుబాట్లు, మనిషి ప్రవర్తనలోని లోటుపాట్లను పద్యాల ద్వారా ప్రశ్నించిన గొప్ప కవి వేమన అని తెలిపారు. ఆయన శైలి ఎవరికీ రాలేదని, ఆ తర్వాత కూడా ఎవరూ వేమనలాగా సరళమైన భాషలో పద్యాలు రాయలేకపోయారని చెప్పారు. మానవ జీవితం, మనుషులు చేసే తప్పులు, కులాలు, మతాలు, సంఘంలోని కట్టుబాట్లు, నకిలీ సన్యాసులు ఇలా అందరినీ, అన్ని సమస్యలను తన పద్యాల ద్వారా ప్రశ్నించిన గొప్ప మేధావి, సంఘసంస్కర్త యోగి వేమన అని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి , ఉప రవాణా కమిషనర్ జి.సి. రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమనకు జడ్పీ చైర్మన్ నివాళి

విజయనగరం: తెలుగు సుప్రసిద్ధ కవి యోగి వేమన జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఘన నివాళులర్పించారు. జడ్పీ కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు జడ్పీ సీఈవో అశోక్ కుమార్, వైకాపా పలాస నియోజకవర్గ పరిశీలకులు కె.వి. సూర్యనారాయణ రాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్వీ రమణ రాజు, డిప్యూటీ సీఈవో రాజకుమార్, డీపీవో నిర్మలా దేవి, జిల్లా పరిషత్ సిబ్బంది నివాళుర్పించిన వారిలో ఉన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118888, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488